# సూర్య

18వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 9 ఫిబ్రవరి 2025 : పేజీలు 8


## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లాను కలిసిన చమర్తి సురేష్‌రాజు



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు టిడిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ని రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చమర్తి సురేష్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలను,వారి దృష్టికి తీసుకెళ్లినట్లు చమర్తి సురేష్ రాజు తెలియజేశారు. ఇందుకు రాష్ట్ర అధ్యక్షులు స్పందిస్తూ అతి త్వరలోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని, అధిష్టానం ప్రతి అంశాన్ని, ప్రతి విషయాన్ని గమనిస్తూ పరిగణలోకి తీసుకుంటుందని తెలియజేసినట్లు ఆయన తెలిపారు.



## మొలకలచెరువులో
# ఘోర రోడ్డు ప్రమాదం

**- ఐచర్ రూపంలో దూసుకొచ్చిన మృత్యువు**

**- ఒకే కుటుంబంలో నలుగురు మృతి**

**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం, మొలకలచెరువు మండలం పరిధిలోని భారత్ పెట్రోల్ బంకు వద్ద ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ఓ కుటుంబాన్ని ఐచర్ వాహనం మృత్యువు రూపంలో బలికొంది.తనకల్లు మండలం గేమే నాయక్ తండాకు చెందిన ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారు.ప్రమాదం జరిగిన వెంటనే ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురిని తీవ్రగాయాలతో ములకల చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మూడు సంవత్సరాలచిన్నారి మృతిచెందగా మరోఇద్దరిని ములకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య బృందం 108 కు కాల్ చేసి మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యమంలో మరొక ఐదు సంవత్సరాల బాలుడు మరణించినట్టు తెలిపారు.మరొకరిని తిరుపతి ప్రభుత్వాసుపత్రికి తరలించారు







## ప్రమాదపుటంచున
# ప్రయాణం

- ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

-అధికారులు ఉన్నారా,,,, ఆదమరిచారా?

-ప్రమాదం అంచున పుల్లంగేరు బ్రిడ్జి,,,

-నరకం అనుభవిస్తున్న వాహనదారులు,,,

-చోద్యం చూస్తున్న నేషనల్ హైవే అధికారులు,,,

-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు,,,,

ప్రజల సొమ్ములతో జీతాలు, అయితే ప్రజల జీవితాలు కానీ ప్రభుత్వ ఆస్తులు కానీ ఎలా పోయినా వీరికి లెక్కలేదు. అసలు ఎక్కడైనా ఈ డిపార్ట్మెంట్ కు సంబంధించి సమస్య ఉన్న ప్రజలు అష్ట కష్టాలు పడుతున్న, జరుగుతున్న, ప్రాణాలు పోయే ప్రమాదం ఉన్న ఈ అధికారులకు మాత్రం ఏ మాత్రం చలనం కలగదు. ఎందుకంటే వీరు ప్రయాణించినప్పుడే మాత్రమే వీరికి రహదారి భద్రత గుర్తొస్తుంది. ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే ఈ రహదారి గురించి కొంత సేపు ఆలోచిస్తారు. మరి ఇంతలా ఆదమరిచి ప్రభుత్వ జీతాలతో ప్రశాంతంగా ఉద్యోగాలు చేస్తూ ప్రజలకు మాత్రం ప్రత్యక్ష నరకం చూపిస్తున్న అధికారులు ఎవరూ అంటారా అదేనండి ప్రతిరోజు వాహనదారుల నోటితో తిట్టించుకుంటూ, ప్రయాణికుల బాధలను పట్టించుకోకుండా ఆదమరిచి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్ అయిన నేషనల్ హైవే అధికారుల గురించి.

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

నిత్యం వేలాది వాహనాలు ఇదే దారకుండా వెళ్తుంటాయి, లక్షలాది మంది ప్రయాణికులు ఈ మార్గం గుండా ప్రయాణిస్తుంటారు. ప్రతి రోజు ఈ రహదారిలో ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు ఏకంగా నేషనల్ హైవే లో ఉన్న బ్రిడ్జ్ ప్రమాదకరంగా కనిపిస్తుంది. అయినా ఆ అధికారుల్లో చలనం కానీ, సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశం కానీ ఏ మాత్రం కనిపించలేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కడప మిగతా 2లో

## ఢిల్లీ కోటపై కాషాయపు జెండా

**-చీపురును ఛీ కొట్టారు -చేతిని చిదిమేశారు**

**-కమలాన్ని వికసింపజేశారు -పోతు గుంట రమేష్ నాయుడు**



**రాజంపేట, మేజర్ న్యూస్:** ఢిల్లీ కోటపై కాషాయపు జెండా ఎగరవేశారని, చీపురుని ఛీ కొట్టి, చేతిని చిదిమేసి ఢిల్లీ ప్రజలు తమ భవిష్యత్తు కోసం కమలాన్ని వికసింప చేశారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు తెలియజేశారు. శనివారం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీ కోటపై కాషాయపు జెండా ఎగరడం, 27 సంవత్సరాల తర్వాత దేశ రాజధానిపై తిరిగి కాషాయపు జెండా ఎగరవేయడం పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపిందని వారన్నారు.చీపురును ఛీ కొట్టి, చేతిని చిదిమేసి, కమలాన్ని వికసింపజేశారనీ, ఢిల్లీ అయినా గల్లీ మిగతా 2లో



# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

**-ఉమ్మడి జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ జేష్టాడి శారద**

**కడప మేజర్ న్యూస్ :** ప్రజా సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా అంకితభావంతో అధికారులు ప్రజాప్రతినిధులు పని చేయాలని జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద పేర్కొన్నారు. శనివారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జెడ్పి చైర్ పర్సన్ జేష్టాడి శారద అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తోపాటు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు పి. రామసుబ్బా రెడ్డి, రామచంద్రా రెడ్డి, రమేష్ యాదవ్, బద్వేలు ఎమ్మెల్యే డా. సుధ, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, అన్నమయ్య జిల్లా డిఆర్వో , జెడ్పి డిప్యూటీ సీఈవో మైథిలీ, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. వైఎస్ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలా మంచి చేసేందుకే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రజలకు సంతృప్తికరమైన కనీస, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా సమస్యలు లేని జిల్లాగా తీర్చిద్దేందుకు జిల్లా యంత్రాంగం పారదర్శకంగా ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటి మిగతా 2లో

## నేడు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-భారీగా ఏర్పాట్లు -అంధత్వం ఉన్నవారికి మంచి అవకాశం**

**-ప్రతి ఒక్కరి సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**పుల్లంపేట, మేజర్ న్యూస్:** నేడు పుల్లంపేట ఎస్‌బివిడి హై స్కూల్ మైదానంలో ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ముక్కారూపానంద మిగతా 2లో



## ఢిల్లీ కోటపై కాషాయపు జెండా

**(మొదటి పేజీ తరువాయి)**అయినా బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తోనే మేమంతా అని చాటిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న తీరు వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పెట్టుకొని ఈ దేశాన్ని విశ్వ గురువుగా చేయాలని లక్ష్యంతో పని చేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వం పట్ల ప్రజలు రోజురోజుకు ఆదరిస్తున్నారని అన్నారు. మరొకసారి ఢిల్లీ ప్రజలు బిజెపిని ఆదరించినందుకు వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**(మొదటి పేజీ తరువాయి)** రెడ్డి ఫౌండేషన్ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చి ఎటువంటి కంటి సమస్యలు ఉన్నా ఉచితంగా తగిన వైద్య సేవలు పొందవచ్చుని, ఈ అవకాశాన్ని రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. మీ కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసి సమస్యను పరిష్కరించుకోవాలని వారు తెలియజేశారు.

## ఢిల్లీలో బీజేపీ గెలుపు పట్ల రైల్వేకోడూరులో సంబరాలు



**రైల్వే కోడూరు (రూరల్) మేజర్ న్యూస్:** రాజధాని దేశ రాజధాని ఢిల్లీలో 27 సంవత్సరాల తర్వాత బిజెపి పార్టీ గెలుపొందడం పట్ల రైల్వే కోడూరులోని టోల్గేట్ వద్ద బిజెపి నాయకులు బాణాసంచా కాలుస్తూ స్వీట్స్ పంచుకుంటూ బిజెపికి మద్దతుగా జేజేలు పలికారు. ముఖ్యంగా రైల్వే కోడూరు పట్టణంలోని టోల్గేట్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద శనివారం సాయంత్రం బిజెపి నాయకులు, జయప్రకాశ్ నారాయణ వర్మ, వాకచర్ల సుబ్బారావు,తోట శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, శంకర్ రాజు, మండలాధ్యక్షులు శ్రీధర్, గౌరీ కుమార్, వెంకట రెడ్డి ,మల్లికార్జున, రమణ తోపాటు మాజీ మండల అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, తదితరులు పాల్గొని బిజెపి జిందాబాద్ మోడీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం పట్టణంలోని ప్రముఖులకు స్వీట్స్ పంచి పెట్టారు.

## బ్యాంక్ సెక్టారులో ఇంజనీరింగ్ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు





**కురబలకోట, మేజర్ న్యూస్ :** అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగము వారు కళాశాల అల్యూమిని సెల్ వారి ఆధ్వర్యంలో శనివారం కెరీర్ ఆపర్చునిటీస్ ఇన్ ఐ.టి అండ్ బ్యాంకింగ్ ఇండస్ట్రీస్ అనే అంశంపై అతిథి ఉపన్యాసాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి కె.అనిల్ కుమార్ రెడ్డి,డిప్యూటీ మేనేజర్,హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు,రాయచోటి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలతోపాటు బ్యాంకింగ్ సెక్టారులో గల ఉద్యోగావకాశాల గురించి వివరించారు.బ్యాంకు జాబ్స్ సాధించడానికి అప్టిట్యూడ్,రీజనింగ్ లాంటి సబ్జెక్ట్స్ ను ఎంతగానో సాధన చేయాలన్నారు.ప్రతి విద్యార్థికి ఇంటర్వ్యూను ఎలా ఎదురుకోవాలనేధీ గొప్ప ఛాలెంజ్ గా ఉందని అన్నారు.ప్రతి ఇంటర్వ్యూలో కూడా విద్యార్థికి ముఖ్యము తన రెస్యూమేనన్నారు. .ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్,అల్యూమిని ఇంచార్జి డాక్టర్ కిరణ్ కుమార్,కో-ఆర్డినేటర్ జి.చరణ్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి సంఘాల మహా సభను జయప్రదం చేయండి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి అజయ్ ఫంక్షన్ హాల్ లో ఈనెల 16న జరిగే జాతీయ బీసీ సంక్షేమ సంఘాల మహాసభను జయప్రదం చేయాలని అన్నమయ్య జిల్లా బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షురాలు పద్మావతి పిలుపునిచ్చారు. శనివారం ఆమె తంబళ్లపల్లె మండల కేంద్రంలో బీసీ సంఘం నాయకులతో సమావేశమై బీసీ మహాసభను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు సహకరించి మన సమస్యలు పరిష్కారానికి కలిసి రావాలన్నారు. ఈ మహాసభకు రాష్ట్ర బీసీ మంత్రి సవిత, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్ భాష జాతీయ, రాష్ట్రస్థాయి బిసి నాయకులు హాజరవుతారని తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత సంఘ అధ్యక్షుడు వీర భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జయరామ్ యాదవ్, తంబళ్లపల్లె బీసీ సంఘం నాయకులు మల్లికార్జున, రామలక్ష్మమ్మ (వడ్డెర) రెడ్డప్ప, నరసింహులు (రజక) బాలకృష్ణ, రామాంజులు, శంకర (నాయి బ్రాహ్మణ) నరేంద్ర (నాయుడు) పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**లవరకు చేపట్టిన అన్ని అభివృద్ధి పలనులకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతోందన్నారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను జిల్లా యంత్రాంగం పరిధిలో లేనివాటిని.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. సర్వసభ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలని పరిశీలించి వచ్చే సమావేశం నాటికి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వైఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలన్న లక్ష్యంతో ముందుకు తీసుకెళుతున్నామన్నారు. సమావేశంలో తొలుత జెడ్పీ చైర్ పర్సన్ జేష్టాడి శారద మాట్లాడుతూ.. వైయస్సార్, అన్నమయ్య జిల్లాల్లోని అన్ని వర్గాలు ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని, ఆ దిశగా చర్యలు చేపడతామన్నారు. జిల్లా ప్రజాపరిషత్ అధికార యంత్రాంగం, ప్రజా పరిషత్ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళతామన్నారు. శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాల అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, పనిచేయాలని ఆమె



కోరారు. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన ప్రతి అంశాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. అంతకుముందు అజెండా అంశాల వారీగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను సమర్పించగా.. పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు సమాధానాలిచ్చారు...

**జెడ్పి సర్వ సభ్య సమావేశ తీర్మానం..!**

జిల్లాలో అక్రమ మైనింగ్ ను అరికట్టాలని, పీఎంజీఎస్ వై (ప్రధాన్ మంత్రి గ్రామ సడక్ యోజన) కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా 500 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో చేపట్టే రోడ్ల అనుసంధాన కార్యక్రమాన్ని 200 లకు పైగా జనాభా ఉన్న గ్రామాల్లో కూడా రోడ్లను వేయాలనే రెండు అంశాలకు సంబంధించి.. కోరిన సభ్యుల ప్రతిపాదనల మేరకు ప్రభుత్వానికి నివేదించి చర్యలు తీసుక్కవడం జరుగుతుందని సర్వసభ్య సమావేశం తీర్మానించడం జరిగింది. ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

## ప్రమాదపుటంచున ప్రయాణం

**(మొదటి పేజీ తరువాయి)**చెన్నై జాతీయ రహదారిలోని పుల్లంపేట మండల కేంద్రానికి సమీపంలో ఉన్న పుల్లంగేరూ బ్రిడ్జి పరిస్థితి ప్రమాదకరంగా కనిపిస్తుంది. బ్రిడ్జ్ పైన పెద్దపెద్ద గోతులు ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడటంతో పాటు, కొత్తవారు ఈ మార్గం గుండా ప్రయాణిస్తే మాత్రం ఇక్కడ బోల్తా పడవలసిందే. దీనికి తోడు వేగంగా వచ్చి ఈ బ్రిడ్జి ప్రాంతంలో గుంతలను చూసి సడన్ గా బ్రేక్ వేయడం వెనకాల వచ్చే వాహనాలు ఢీకొని ప్రమాదపాలవడం ఇక్కడ నిత్యకృత్యం. దీనికి తోడు బ్రిడ్జి కింద భాగంలో కూడా ప్రమాదకర పగుళ్లు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రతిరోజు ఈ ప్రాంతంలో భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనదారులతో పాటు ప్రయాణికులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరి ఇంత జరుగుతున్నా ఇన్ని ప్రమాదాలు జరుగుతున్న అధికారులు మాత్రం ఈ మార్గం గుండా ప్రయాణం చేస్తున్నారో లేదో తెలియదు కానీ, వీరి జీతాల కోసం పందులు కడుతున్న ప్రజలు మాత్రం ఆస్పత్రుల చుట్టూ తిరుగుతూ ప్రమాదాలతో సావాసం చేస్తున్నారు. ఇంత ప్రమాదకరమైన పరిస్థితి ఉన్న పట్టించుకోని అధికారులపై ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తూనే, అసలు వీరినిర్లక్ష్యానికి కారణంఏమిటా అని చర్చించుకుంటున్నారు.

**వృద్ధులు, వికలాంగులకు ప్రత్యక్ష నరకం**

కడప చెన్నై జాతీయ రహదారిలోని పుల్లంపేట పుల్లంగేరు బ్రిడ్జి వద్ద వృద్ధులు, వికలాంగులు ప్రయాణం చేయాలంటే ప్రత్యక్ష నరకం అనుభవించాల్సిందే. ముఖ్యంగా మూడు చక్రాల వాహనాలలో ప్రయాణించే వికలాంగుల పరిస్థితి చూస్తే కంటతడి రాక మానదు. దీనికి తోడు రాత్రి సమయాలలో ఎవరైనా ద్విచక్ర వాహనాలలోనూ, ఆటోలలోనూ ప్రయాణిస్తే మాత్రం ప్రమాదం బారిన పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. మరి ఇంత నిర్లక్ష్యానికి కారణం అవుతున్న నేషనల్ హైవే అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రమాదకరంగా కనిపిస్తున్న పుల్లంగేరు బ్రిడ్జిపై శ్రద్ధ తీసుకొని మరమ్మతులు చేయిస్తారో లేక పూర్తిగా ధ్వంసమై, ప్రజలు ఆస్పత్రుల పాలై, కూలిపోయే దశలో కళ్ళు తెరుచుకుంటారో వేచి చూడాలి.

**నిర్లక్ష్యానికి నిలువుటద్దం నేషనల్ హైవే అధికారులు**

నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా నేషనల్ హైవే అధికారులు వ్యవహరిస్తున్నారు పుల్లంపేట గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక జాతీయ రహదారిలో వివిధ రాష్ట్రాల నుండి తిరుపతి చెన్నైకి వెళ్లే వాహనాలు వేలాదిగా వెళుతుంటాయని, కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధికి వెళ్లేందుకు అనేకమంది భక్తులు వెళ్తుంటారని, అధికారుల నిర్లక్ష్యం వలన అభం శుభం తెలియని భక్తులతో పాటు ప్రయాణికులు కూడా ప్రమాదాల బారిన పడుతున్నారని, నేషనల్ హైవేకి ఆనుకొని ఆక్రమణలు జరుగుతున్న పట్టించుకోవడంలేదని, ప్రమాదకరంగా కనిపిస్తున్న బ్రిడ్జినే పట్టించుకోని అధికారులు ఇక ఆక్రమాలను ఏమి పట్టించుకుంటారని, అసలు నేషనల్ హైవేకి సంబంధించి అధికారులు ఉన్నారా లేక బాధ్యతలు మరచి ఊరేగుతున్నారో అర్థం కావడం లేదని, ఇప్పటికైనా నాయకులు కల్పించుకొని అధికారులకు నిద్రమత్తు వదిలేలా మేలుకొలిపి ప్రజల బాధలను తీర్చాలని కోరుచున్నారు.

## రైతు ఉత్పత్తి దారుల సేకరణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు

**వీరబల్లి ,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరవల్లి మండలం రైతు ఉత్పత్తి దారుల సేకరణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు.సెనివారం నాడు వీరబల్లి మండల రైతు ఉత్పత్తి దారుల సేకరణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యాన శాఖ 11.25 లక్షలు,ఎఫ్. పి.ఓ. భరిస్తుందన్నారు.ఈ కేంద్రం రైతులకు గిట్టుబాటు



ధర,ఉత్పత్తులను నిల్వచేయడానికి ఉపయోగించాలన్నారు. రైతులకు కావలిసిన వ్యవసాయ పరికరాలను అందుబాటులో ఉంచాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఏపియం ఖాదర్ వలి,ఎఫ్.పి.ఓ.సీసీ గంగాధరం,రైతు మిత్రలు జనమేజయుడు,వెంకటేష్,మండల రైతు సమాఖ్య అధ్యక్షులు రాచన్న,కార్యదర్శి రామయ్య,కోశాధికారి రామ్ ప్రసాద్,అకౌంటెంట్ మరియమ్మ పాల్గొన్నారు.

## శాన్విలో ఘనంగా ప్రొఫిషినల్ డే వేడుకలు

**-వివిధ ఉద్యోగాల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట మండలం లోని తాళ్లపాక రోడ్డులోని శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ లో శనివారం ఘనంగా ప్రొఫిషినల్ డే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు పాఠశాలలో చదువుతున్న లోయర్ క్లాస్ పిల్లలు ఎంతో ఆసక్తిగా పాల్గొని వారు పెద్దయ్యాక ఏమి కావాలో కలలు కంటున్న వృత్తులకు సంబంధించి వేషాదాలను ధరించి ఆయా పాత్రలో ఉన్నటువంటి పనితీరును, వాటి గొప్పతనాన్ని చైర్మన్ , ప్రిన్సిపాల్ సీఈవో అధ్యాపకుల సమక్షంలో ప్రత్యక్షంగా నటనతో వివరిస్తూ ఇటు తోటి విద్యార్థులను అటు అధ్యాపకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ మీరు పెద్దయ్యాక ఏ ప్రొఫీసినల్ లో రాణించాలని అనుకుంటున్నారో ఇప్పటి నుంచే ఆ ప్రొఫెషన్ పై పట్టు సాధిస్తూ కలలు కంటూ చదువు పూర్తయ్యాక ఆ కలలను నిజం చేసి ఇటు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు అటు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అబ్దుల్ కలాం చెప్పినట్లుగా కలలు కనండి ఆ కలలను సాకారం చేసేందుకు అహర్నిశలు కృషి చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని పేర్కొన్నారు. చివరగా వివిధ రకాల వృత్తులకు సంబంధించి వేషాధారణను ధరించి ఆ పని యొక్క గొప్పతనాన్ని వివరించిన చిన్నారులను ఆశీర్వదించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సి. ఈ. ఓ శంకర్ రాజు , ప్రిన్సిపాల్ విజయ నిర్మల, వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భారతదేశ న్యాయవ్యవస్థ ఎంతో సర్వోన్నతమైంది, ధృడమైంది




– సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సరసా వెంకటనారాయణ భట్టి,ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్
– మదనపల్లిలో లాంఛనంగా అడిషనల్ సివిల్ జడ్జి కోర్టు భవనం ప్రారంభం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** భారతదేశ న్యాయవ్యవస్థ ఎంతో ధృఢమైందమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సరసా వెంకట నారాయణ భట్టి,ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు.శనివారం అన్నమయ్య మదనపల్లి పట్టణం నందు నూతనంగా నిర్మితమైన అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్)కోర్టు భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మదనపల్లె బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సరసా వెంకట నారాయణ భట్టి,ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్,హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్,హైకోర్టు జడ్జి జస్టిస్ టి.సి.డి శేఖర్‌లు మాట్లాడుతూ దేశచరిత్రలో మదనపల్లి పట్టణానికి ప్రత్యేక గుర్తింపు ఉందని,విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ గీతం జనగణమనను ప్రసిద్ధిగాంచిన బి.టి.కళాశాల నందు బెంగాలీ నుండి ఆంగ్లంలోకి తర్జుమా చేశారని గుర్తు చేశారు.భారత రాజ్యాంగం 470 ఆర్టికల్స్,106 రాజ్యాంగ సవరణ చట్టాలు కలిగి ఉందన్నారు.ఇవి న్యాయవ్యవస్థతో సంబంధం కలిగి ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఆర్టికల్ 14 దేశ పౌరుల సమానత్వాన్ని తెలియజేస్తుందన్నారు. సుప్రీం కోర్టు సర్వోన్నతమైందన్నారు.దేశ న్యాయ వ్యవస్థకు సంబంధించి సర్వహక్కులు సుప్రీం కోర్టుకు ఉంటాయన్నారు. దేశం లోని హైకోర్టులు, జిల్లా కోర్టులు సుప్రీం కోర్టు ఆదేశానుసారం పని చేస్తాయన్నారు.న్యాయవ్యవస్థపై దేశ ప్రజలకు మరింత నమ్మకం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఇది జరగాలంటే కేసులను త్వరితగతిన పరిష్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గతంలో ఎంతో మంది ప్రధాన న్యాయ మూర్తులు సుప్రీంకోర్టు ఔన్నత్యాన్ని పెంపొందించారని,అదే స్ఫూర్తితో ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తులు పని చేయడందేశ న్యాయవ్యవస్థకు గర్వకారణ మన్నారు. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థ పరస్పర సహ కారంతో దేశప్రతిష్ట పెంచుతున్నా యని కితాబు నిచ్చారు.అంతకుముందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొట్లి వెంకటరమణారెడ్డి, చిత్తూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి భీమారావు,బార్ అసోసియేషన్ సభ్యులు సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తులకు ఘన స్వాగతం పలికా రు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్,తహసిల్దార్ ధనుంజయులు,సిఐలు సత్య నారాయణ,కళా వెంకటరమణ,ఎరిషా వలి, రామచంద్ర ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

# టీ గ్యారేజ్ షాపింగ్ ప్రారంభించిన బత్యాల



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణం భువనగిరి పల్లి ఆర్చి వద్ద కడప చెన్నై జాతీయ రహదారి అనుకుని నూతనంగా ఏర్పాటు చేసిన టీ గ్యారేజ్ షాపును శనివారం మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బత్యాల చంగల్ రాయుడు ప్రారంభించారు. మల్లెం తిరుపాలు ఆహ్వానం మేరకు ఆయన షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసి రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా షాపు యజమాని కంబయ్య గారి సురేంద్రను వారి కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి మీ షాపు కస్టమర్ల మన్నలను పొందిదినదినాభివృద్ధిచెందాలని బత్యాల ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఢిల్లీ అసెంబ్లీ ఫలితాల్లో భాజపా అద్భుత విజయం

– మదనపల్లె ఆపార్టీ శ్రేణుల సంబరాలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఢిల్లీలో వెలువడిన శాసనసభ ఎన్నికల ఫలితాలలో బిజెపి ఘన విజయం సాధించడంతో మదనపల్లిలో ఆపార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంబరాలు చేసుకున్నారు.పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి, పట్టణ అధ్యక్షుడు 2 పూల నాగరాజు,నాయకులు వరదారెడ్డి నారదా రెడ్డి,పిల్లస్వామి నాయక్,రామిరెడ్డిగారిపల్లె రమణా రెడ్డి,జగదీష్,భువనేశ్వరి సత్య,జెకే వర్మ, కోసూరి భవాని,శ్రీకాంత్,శబరి కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యల్లంపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ గడిచిన 26 సంవత్సరాల తర్వాతబిజెపివిజయంసాధించడంచాలా సంతోషంగా ఉన్నదన్నారు.దేశప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో అగ్రరాజ్యాలతో భారతావని పోటీ పడుతోందన్నారు. మోడీ పాలన పట్ల దేశప్రజలు నమ్మ గతం నమ్మ కంతో ఉన్నారనేందుకు ఢిల్లీ ఫలితాలే నిదర్శన మన్నారు.దేశంలో ఏ ఎన్నికలు జరిగినా బీజేపీదే విజయమని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ విజ యం దేశవ్యాప్తంగా ఒక పండగ వాతావరణం నెల కొందనిపేర్కొన్నారు.అదేవిధంగా బిజెపి నాయకులకి ఢిల్లీ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటూ సంబరాలు చేసుకుంటున్నామన్నారు.

# ఢిల్లీలో బిజెపి విజయం..పుల్లంపేటలో సంబరాలు



**పుల్లంపేట, మేజర్‌న్యూస్:** శనివారం నాడు వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి విజయం సాధించడం తో పుల్లంపేటలోని బిజెపి శ్రేణులు బిజెపి మండల అధ్యక్షులు కమలాపురం మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీలో ఎలక్షన్ ఫలితాలు లో బిజెపి విజయం సాధించడం చాలా సంతోషకరమని, అదేవిధంగా గతంలో ఎన్నడూ లేని విధంగా 20 సంవత్సరాల తర్వాత విజయం సాధించడం చాలా సంతోషంగా ఉన్నదనీ ,ఈ విజయం దేశవ్యాప్తంగా ఒక పండగ వాతావరణం నెలకొన్నదనీ ,అదేవిధంగా బిజెపి నాయకులకి మరియు ఢిల్లీ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో కూడా భారతదేశాన్నీ బిజెపినాయకత్వంలోప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలుపుతామని, అందుకు శక్తివంచనలేకుండాకృషిచేస్తామనిఆయనతెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూటమి నాయకులు పాల్గొనడం జగిరిగింది.

# వెలుగు ప్రత్యేక పాఠశాలను సందర్శించిన ప్రముఖ వ్యాపారవేత్తలు



– సెక్రటరీ ఉదయ మోహన్ రెడ్డి అందిస్తున్న సేవలపై ప్రశంసలు

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లి మండలం,కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువు మిట్టనందు గల వెలుగు సంస్థను రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తలు సురేష్ బాబు (శోభన్ బాబు), ఎం.వెంకటేశ్వర రావు,శశిధర్ రెడ్డిలు శనివారం సందర్శించారు.వెలుగు సంస్థకు గత కొన్ని ఏళ్ల నుండి సహాయ,సహకారాలు అందిస్తున్న హైదరాబాదుకి చెందిన సురేష్ బాబు ( శోభన్ బాబు), బెంగుళూరుకి చెందిన ఎం.వెంకటేశ్వర రావు, శశిధర్ రెడ్డిలను వెలుగు సంస్థ చిన్నారులు,వృద్ధ మహిళలు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. వెలుగు ప్రత్యేక పాఠశాల మరియు వృద్ధాశ్రమాను వీక్షించి పిల్లలను ప్రేమతో పలకరించి,వృద్ధుల యోగక్షేమాలను తెలుసుకుని అందరు సంతోషంగా ఉన్నారని ఆకాంక్షించారు.అనంతరం ప్రత్యేక పాఠశాల తరగతులను వారి విద్యాబోధన పద్ధతులను గురించి తెలుసుకున్నారు. పిల్లలు తయారు చేస్తున్న అగర్బత్తీలను చూసి ప్రశంసించారు.ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది ఎంతో కష్టమైన ఇష్టంగా చేస్తున్నారని అభినందించారు. వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి వెలుగు కార్యకలాపాల గురించి వివరించి, వెలుగుకు సహాయ,సహకారాలు అందిస్తున్న దాతలు సంస్థకి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.అదేవిధంగా పారిశ్రామిక వేత్తలు మాట్లాడుతూ వెలుగు సంస్థ కు రావడం ఎంతో సంతోషంగా ఉందని,తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.వెలుగు సెక్రటరీయం.ఉదయ్ మోహన్ రెడ్డి మరియు వెలుగు ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి సురేష్ బాబు (శోభన్ బాబు),ఎం.వెంకటేశ్వర రావు,శ శిధర్ రెడ్డికి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత,వార్డెన్ స్వీటీ,సిబ్బంది,చిన్నారులు,వృద్దులు పాల్గొన్నారు.

# రాజంపేట ప్రీమియర్ లీగ్ ఆర్పిఎల్ 2025 టోర్నమెంట్ ప్రారంభం

**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్లో శనివారం రాజంపేట ప్రీమియర్ లీగ్ ఆర్పిఎల్ 2025 క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. జనసేన నేత యల్లటూరు శ్రీనివాసరాజు జనసేన తెలుగుదేశం పార్టీ, బిజెపి సహకారంతో ఆర్గనైజర్స్ బండ్లనాగరాజా,లింగంహరీష్,పోలి మహేష్, జగదీష్, మహేష్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో రెండవ బహుమతిగా నిలిచేవారికి యల్లటూరు శ్రీనివాసరాజు ఆర్థిక సహాయం చేయనున్నారని ప్రకటించారు.కార్యక్రమంలోక్రీడాకారులు,యువత,జనసేన నాయకులు, తెలుగుదేశంనాయకులు, బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధితో పేదప్రజల వైద్యానికి భరోసా

– ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా వెల్లడి




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సీఎం సహాయనిధి పేదప్రజల జీవితాలకు భరోసా అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.శనివారం మదనపల్లి రూరల్ మండలం సిటిఎం–2 నందు అక్బర్‌కు రూ.84 వేలు,ఎస్టేట్ శివాజీ నగర్ నందు తులసమ్మకు సీఎం సహాయనిధి చెక్కును అంద జేశారు. అనంతరం మదనపల్లి పట్టణం కురవంక మసీదు మూడవ అంతస్తు భవన నిర్మాణ పనులు పనులను ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది.అలాగే పట్టణం ఎస్టేట్‌లో టిఎన్ఆర్ కాలనీలో నూతనంగా మంజూరైన సిసి రోడ్లకు భూమిపూజా కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు నాలుగు లక్షల రూపాయల అంచనాతో రోడ్డును మంజూరు చేసిన ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పేదల కుటుంబాలను ఆదు కోవడం కోసమే నేరుగా వారి స్వగృహాలకు వెళ్లి సీఎం సహాయనిధి చెక్కులు అందిస్తున్నామని పేర్కొన్నారు.అంతేకాకుండా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పనలో భాగంగా సిమెంట్ రోడ్లు,మురుగునీటి కాలువలు నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు.నిత్యం ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారం చేయడానికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డి రాంప్రసాద్,చల్లా నరసింహులు,మిట్టపల్లి రాజు కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి

**రైల్వే కోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట ఎస్వి వి డి కళాశాలలో ఆదివారం తిరుపతి అరవింద ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిడిపి ఇన్చార్జ్ కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అత్యంత ముఖ్యమైన వైద్యంలో కంటి వైద్యం చాలా ముఖ్యమైందని చాలామంది పలు రకాలకంటిఇబ్బందులతోబాధపడుతున్న సందర్భం లో రైల్వే కోడూరు నియోజకవర్గంలో పుల్లంపేటలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ఎంతోమంది నియోజక వర్గంలో కంటి ఇబ్బందులు ఉన్నాయని వారందరిని దృష్టిలోఉంచుకొని వారి కోసమే కంటి పరీక్షల వైద్య కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అదేవిధంగా కంటి పరీక్షలకు వచ్చిన వారికి , వారి సహాయ కులకు భోజనాలను కూడా ఏర్పాటు చేశామని అత్యవసరమైతేకంటిఆపరేషన్ లో కూడా ఉచితంగా చేయించి అవసరమన్నవారికి కళ్లద్దాలను కూడాఉచితంగాఅందజేయనున్నట్లు ఈ అవకాశాన్ని రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ముక్కారూపానంద రెడ్డి పేర్కొన్నారు.

# లారీ కాటా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముక్కా సాయి వికాస్ రెడ్డి



**ఓబులవారిపల్లి మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లి మండలం మంగంపేట పంచాయితీ గోవిందం పల్లి వద్ద చంద్రమౌళి పోతురాజు సుమన్ బాలాజీ ఆహ్వానం మేరకు శివ శివ హర హర లారీ కాటా ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించిన ఆహ్వానితులు. అంతేకాకుండా ఈ



కార్యక్రమంలోటిడిపి నాయకులు పోతురాజు నవీన్, పంచాయతీ ఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్, టిడిపి యువ నాయకుడు అరవింద్ ,రాకేష్ భువనేష్, సాయి, బిజెపి నాయకులు కూటమి నాయకులు మొదలగువారు పాల్గొనడం జరిగినది.

# వైకాపా బిసి విభాగాన్ని పటిష్టం చేయడమే లక్ష్యం

### – ఆ పార్టీ బీసీ సెల్ జిల్లా నూతన అధ్యక్షులు యు.సాంబశివ స్పష్టం



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** జిల్లాలో వైకాపా బిసి విభాగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని ఆపార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఉజ్జయిని సాంబశివ స్పష్టం చేశారు.అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి బీసీ సెల్ కమిటీ నియమాకాల్లో భాగంగా జిల్లా అధ్యక్షుడిగా తనను నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశాడు.ఇందులో భాగంగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి,తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి,పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి మదనపల్లి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నిషార్ అహ్మద్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఉజ్జయిని సాంబశివ మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.వైకాపా ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని,అనేక నామినేటెడ్ పోస్టులు ఇచ్చారని కొనియాడారు.వైకాపాతోని బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు.2029లో వైఎస్ ఆర్సిపి విజయం కోసం బీసీలను సన్నద్ధం చేసి, మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ, సర్పంచ్ శ్రీనివాసులు, సర్పంచ్‌నాగరత్న, ఈశ్వర్, సర్పంచ్ జి.శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు సుబ్బారెడ్డి,జేసిఎస్ మండల కన్వీనర్లు నేరెళ్ల రెడ్డి హరి,ఆర్.సి.ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో భీష్మ ఏకాదశి వేడుకలు



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** రెండో అయోధ్య ఆంధ్ర భద్రాద్రి ఏకశిలానగరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శనివారం భీష్మ ఏకాదశి పర్వదిన సందర్భంగా టీటీడీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా అర్చకులు పాంచరాత్ర ఆగమం ప్రకారం వైష్ణవ సంప్రదాయ పద్ధతిలో భక్తిశ్రద్ధలతో శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ వరులకు శ్రీ సూక్త, పురుష సూక్త, విష్ణుసూక్త, లక్ష్మీ సూక్త పారాయణ ప్రకారంగా వేకువజామున పంచామృత అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో వివిధ రకాల పుష్పాలంకరణ కనక భూషణ తరువులతో అత్యద్భుతంగాఅలంకరించారు.అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. రెండవ శనివారం కావడం చేత పలు ప్రాంతాలకు చెందిన భక్తులు తండోప తండాలుగా ఆలయాన్ని సందర్శించి శ్రీ కోదండరామస్వామిని తనివితీరా దర్శించి వారి వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. భీష్మ ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవమూర్తులను అర్చకులు అలంకరించి పల్లకిపైఆసీనులను గావించి ఒంటిమిట్ట పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో పుర ప్రజలు పాల్గొని స్వామివారికి యధాశక్తిగా టెంకాయ, కర్పూరము, తాంబూలం ,పూలు, పండ్లు ఫలాలు యధాశక్తిగా సమర్పించి గ్రామోత్సవాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# పీలేరుకి ఉర్దూ జూనియర్ కళాశాలను మంజూరు చేయిస్తా...

### – ప్రభుత్వ సలహాదారు ఎండి షరీఫ్



**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణ మైనారిటీ బాల బాలికలకు ఉర్దూ జూనియర్ కళాశాలను మంజూరు చేయిస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎండి షరీఫ్ తెలిపారు. కొత్తపల్లి రోడ్డు దొడ్డిపల్లి గ్రామం పీర్ల మాన్యం సర్వేనెంబర్ 2022లో విస్తీర్ణం 14.82 సెంట్లు భూమిపైకి సుమారు పది సెంట్లు విస్తీర్ణంలో నిర్మించిన నూతన ఉన్నత పాఠశాల భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండి షరీఫ్ మాట్లాడుతూ విద్యాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని పీలేరు ప్రాంతంలో సుమారు 40% మైనారిటీలు ఉన్నారని ఇక్కడ పదవ తరగతి వరకే ఉర్దూ పాఠశాల ఉన్నదని పదవ తరగతి పాసు అయిన విద్యార్థులు 50 కిలోమీటర్ల దూరంలోని రాయచోటికి వెళ్లి కళాశాలకు వెళ్లాల్సి ఉందని ఆర్థిక స్తోమత లేని వారు వారి బిడ్డలను చదువు మాన్పించి ఇంటి పనులకే పరిమితం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మైనారిటీల ఆర్థిక విద్య వైద్య అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని ఇటీవల మైనారిటీలకు బ్యాంకుల ద్వారా50% సబ్సిడీతో రుణాలు మంజూరు చేశారని కడపలోని హజ్ హౌస్ ను పునర్ నిర్మిం చడానికి నిధులు మంజూరు చేశారని ఇమామ్లకు మోజోన్లకు గౌరవ వేతనం పెంచారని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో పర్సనల్గా నేను మాట్లాడి జూనియర్ కళాశాలను మంజూరుచేయిస్తానని భవన నిర్మాణాలకు తగి నంత భూమి ఉందని ఎండి షరీఫ్ తెలిపారు. ఈకార్యక్రమంలో పీలేరు ఎమ్మార్వో భీమేశ్వర రావు, మైనారిటీ నాయకులు లడ్డు జాఫర్, మాజీ సర్పంచ్ షఫీ, డాక్టర్ మల్లెల రెడ్డి భాష, షేక్ షఫీ ఉల్లా ఖాజా నల్లారి రియాజ్ అత్తర్ చాంద్ బాషా, సైఫుల్లా, మోదిన్ సాహెబ్ ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డితో పాటు విద్యార్థులువారితల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ప్రతాప్ రాజు



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** క్షత్రియ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు శనివారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు తో భేటీ అయ్యారు. క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్ ల బృందం ముఖ్యమంత్రి కలిశారు.తనకు క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రికి ప్రతాప్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. రాజంపేట మండలం మదన గోపాలపురం రోడ్డు అద్వానంగా ఉందని రోడ్డు వెడల్పు చేసి, సిమెంట్ రోడ్డు వేయడానికి నిధులు మం జూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాజంపేటలో ప్రస్తుత పరి స్థితులను ముఖ్యమంత్రి ఆయనను అడిగి తెలుసుకున్నారు. రాజంపేటలో టిడిపి పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని త్వరగా ఇంచార్జ్ విషయంలో నిర్ణయం తీసుకోవాలని ముఖ్య మంత్రిని కోరానని ప్రతాప్ రాజు తెలిపారు. అన్నమయ్య డ్యాము ను పునర్నిర్మించాలని, రాజంపేటలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని, పరిశ్రమలుఏర్పాటుచేయాలనిముఖ్యమంత్రినికోరానని ఆయన తెలిపారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం



**కలికిరి మేజర్‌న్యూస్:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశం మేరకు బీజేపీ సీనియర్ నాయకులు పులి నరేంద్ర కుమార్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ కలికిరి మండల అధ్యక్షులు కె కుమార్ రెడ్డి (బాబు రెడ్డి) ఆధ్వర్యంలో కలికిరి క్రాస్ రోడ్ కూడలిలో ఘనంగా సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత కార్య దర్శి కృష్ణప్ప ,శేష కుమార్ రెడ్డి, మాజి ఎంపీటీసీ దేవేంద్ర రెడ్డి,చింతపర్తి మహేశ్, డేరంగుల విశ్వనాథ ప్రతాప్ రాజు, రాజా రెడ్డి,జగదీష్,మదనమోహన్ రెడ్డి, రమేశ్, నరేష్,గణేష్, సుధాకర్ గౌడ్, బండి మురళి. బండి కృష్ణ , బండి మురళి గౌడ్ శంకరగిరిభారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లెలో బిజెపి విజయోత్సవం

**తంబళ్లపల్లె , మేజర్‌న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఘన విజయం సాధించడంతో తంబళ్లపల్లె మండలంలోని బిజెపి, కూటమి నాయకులు విజయోత్సవం నిర్వహించారు. క్రాస్ రోడ్ లో బిజెపి మండల అధ్యక్షుడు రమణ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. భవిష్యత్తులో ఏ ఎన్నిక జరిగిన బిజెపికి తిరుగు లేదని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు మగ్గాలు లక్ష్మయ్య, అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, రాఘవరెడ్డి,సుబ్బయ్య,నరేంద్రనాయుడు, టిడిపి నాయకులు రామచంద్ర, పురుషోత్తం,నరసింహులు, పీర్ల మాబు, వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామంజులు, వెంకట సిద్ధులు, బిజెపి, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# కుప్పాలపల్లె గంగమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట

## ఆలయంలో పూజలు చేసిన ఎంపి అవినాష్ రెడ్డి




వేంపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని కుప్పాలపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన తాళ్ళపల్లె గంగమ్మ ఆలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ అవినాష్ రెడ్డి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కుప్పాలపల్లె గ్రామంలో నూతనంగా తాళ్ళపల్లె గంగమ్మ ఆలయాన్ని వైసీపీ నేత బంక సోమేశ్వరరెడ్డి నిర్మించడం జరిగింది. ఈ నేపథ్యంలో గత మూడు రోజులు నుండి ఆలయంలో ఆయా కార్యక్రమాలను గ్రామస్తులు నిర్వహించారు. శనివారం ఆలయంలో తాళ్ళపల్లె గంగమ్మ విగ్రహ ప్రతిష్టతో పాటు ధ్వజస్తంభం, విమాన కలిశ, పోతురాజు, సింహ వాహన నూతన విగ్రహ ప్రతిష్టా, కుంభాభిషేకం చేపట్టారు. ముఖ్య అతిథిగా కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి హజరు కావడంతో ఆలయ నిర్వాహకులు ఆయనకు శాలువతో ఘనంగా సత్కరించారు. గంగమ్మ తల్లి ఆశీస్సులు కుప్పాలపల్లె గ్రామస్తులపై ఉండాలని వేడుకొన్నట్లు ఎంపి తెలిపారు. నవగ్రహ మూలమంత్ర హెూమములు, ప్రతుష్టాంగ హెూమాలు, యంత్ర ప్రతిష్టా, పూర్ణాహుతి, యజమాన అభిషేకం, నివేదనం, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే చెక్కభజన, కోలాటం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడంతో భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. గంగమ్మ విగ్రహం ప్రతిష్ట కార్యక్రమంలో జడ్పీటిసి రవికుమార్ రెడ్డి, వైసీపీ నాయకులు బంక సోమేశ్వరరెడ్డి, ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామగంగిరెడ్డి, కొత్తూరు రెడ్డయ్య, కుప్పాలపల్లె సర్పంచ్ లక్ష్మి దేవి, బంక వేణుగోపాల్ రెడ్డి, మధు రెడ్డి, మారుతి రెడ్డి, నాగమునిరెడ్డి, సోమశేఖర్ రెడ్డితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పులివెందుల ఉద్యాన విద్యార్థుల విజయకేతనం





పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్: డాక్టర్ వైయస్సార్ హార్టికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 11వ ఇంటర్ కాలేజ్ కాంపిటీషన్ క్రీడా పోటీలు అన్నమయ్య జిల్లా అనంతరాజుపేట కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ వేదికగా ఫిబ్రవరి నాలుగో తేదీ నుంచి ఏడవ తేదీ వరకు జరిగాయి. 9 కాలేజీ విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నాయి. పులివెందుల మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొని, విజయకేతనం ఎగురవేశారు. మిగతా కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. కబడ్డీ ఫైనల్ బాలుర విభాగంలో అనంతరాజుపేట, పులివెందుల విద్యార్థుల హెూరాహెూరీ పోటీ మధ్య ద్వితీయ స్థానం సంపాదించి రన్నర్స్ గా నిలిచారని, జావులింగ్ త్రోలో రెండవ స్థానం, జానపద గీతంలో మొదటి స్థానం, జానపద నృత్యంలో రెండవ స్థానం, తెలుగు ఉపన్యాసంలో మూడవ స్థానం, భరతనాట్య విభాగంలో రెండవ స్థానం, మిగతా అన్ని క్రీడా పోటీలలో నాలుగో స్థానంలో నిలిచారని, భరతనాట్యం చేసిన తులసి ప్రభ అందరి ప్రశంసల్ని పొంది జాతీయ స్థాయికి వెళ్లిందని, అలాగే ముగ్గురు విద్యార్థులు కబడ్డీ విభాగంలో జాతీయ స్థాయికి వెళ్లడానికి అర్హత సాధించారని పులివెందుల కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్ నాగరాజు తెలిపారు. 8 కాలేజీ విద్యార్థులు దాదాపు ఆరు సంవత్సరాల నుంచి క్రీడా పోటీల్లో పాల్గొంటున్నాయని, ఒక పులివెందుల విద్యార్థులు మాత్రమే మొదటిసారిగా ఈ క్రీడా పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి అందరి చేత శభాష్ అనిపించుకున్నారని ఆయన తెలియజేశారు. నాలుగు రోజుల క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రామాంజనేయ రెడ్డి పి ఈ టి, విష్ణు ప్రసాద్, ఏపిసిఓఎస్, సిబ్బంది పాల్గొన్నారు.

# గండి ఘాట్ రోడ్డులో ఇరుకున్న లారీ -ఆర్టీసీ బస్సు

## క్రాస్ చేయబోయి ఇరుక్కున్న వాహనలు భారీగా ట్రాఫిక్ జామ్



చక్రాయపేట, మేజర్‌న్యూస్: రాయచోటి వేంపల్లి ప్రధాన రహదారి లో గండి క్షేత్రం వద్ద ఉన్న ఘాట్ లో రోడ్ లో ఆర్టీసీ బస్సు - లారీ రెండు ఎదురెదురుగా రావడంతో క్రాస్ చేయలేక రోడ్డు మధ్యలో ఇరుక్కున్నాయి. ఇరుకైన ప్రదేశం కావడంతో రెండు వాహనాలు అటు వెళ్లలేక ఎటు వెళ్లలేక మధ్యలో నిలిపేశారు. ఒక పక్క కొండ ఉన్నప్పటికీ మరొకపక్క పాపాఘ్ని నది అంచున బస్సు ప్రమాదకర స్థాయిలో నిలిపి వేయడంతో ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు.రెండు వాహనాలు ఆగడం తో సుమారు 3 గంటల పాటు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది .వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఘాట్ రోడ్డు అని తెలిసినా కూడా ఆర్టీసీ డ్రైవర్ కనీసం ఎదురుగా వస్తున్న వాహనాన్ని చూసి ఆగకుండా వెళ్ళడంతో ఘటన చోటుచేసుకుందనీ బస్సు ప్రయాణికులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్ సమస్యను చక్కదిద్దారు.

# ప్రభుత్వ హాస్టల్స్ సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం దృష్టి పెట్టాలి-ఏబీవీపీ అభిలాష్



కాశినాయన, మేజర్ న్యూస్: రాష్ట్రం లోని ఎస్సీ,ఎస్టీ, బీసీ విద్యార్థుల హాస్టల్స్ యొక్క స్థితి గతుల పై గత కొంతకాలంగా ఎబివిపి సర్వే నిర్వహించిందని ఏబీవీపీ నాయకులు అభిలాష్ అన్నారు. ఈ సర్వే రిపోర్ట్ ని ప్రభుత్వానికి ఉన్నత విద్యాశాఖకు కూడా సమర్పించడం జరిగిందని. సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు. హాస్టల్స్‌లో మంచినీటి వసతి సరిగా లేదు, .మురుగునీటి సౌకర్యం అస్తవ్యస్తం, శిథిలమైన భవనాలు, అద్దె భవనాలు ఉన్నాయి. హాస్టల్స్ పై అధికారుల సరైన పర్యవేక్షణ కొరవడింది.నాశిరకమైన ఆహారం తదితర సమస్యల తో రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టళ్లు కునారిల్లుతున్నా యని కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు అభిలాష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి పరిషత్ ఉద్యమాలను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు.

# ఢిల్లీ విజయం అవినీతి ప్రభుత్వాలకు చెంపపెట్టు

## బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : ఢిల్లీలో శనివారం విడుదలైనటువంటి ఫలితాలలో అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలోని ప్రభుత్వం అవినీతితో కూరుకుపోవడం వలన ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన గుర్తు చీపురుతోనే ఆమ్ ఆద్మీ పార్టీని ఢిల్లీ ప్రజలు వుడ్ చేయడం జరిగిందని ఏపీ మార్ఫ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి, పులివెందుల అసెంబ్లీ కన్వీనర్ తీరా రామహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఏ ప్రభుత్వం అయినా ప్రజల చేత మెప్పు పొందే పరిపాలన చేయనట్లయితే తప్పని సరిగా వారికి ఇలాంటి చేదు ఫలితాలే ఎదురవుతాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు .అలాగే నరేంద్ర మోడీ సారధ్యంలోని బిజెపిని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ఢిల్లీ ప్రజలు విశ్వసించడం వలన ఈరోజు ఈ విజయాన్ని అందించారని, అలాగే 2047 నాటికి భారతదేశాన్ని విశ్వగురువు స్థానంతో పాటు రెండవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా తీర్చిదిద్దడంలో మోడీకి ప్రజలు వెన్నంటి ఉన్నారని దానికి ఈ విజయం తార్కానమని తెలిపారు. రాబోయే రోజుల్లో డబల్ ఇంజన్ సర్కారు అన్ని రాష్ట్రాల్లో ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పులివెందుల పూలంగల సర్కిల్ నందు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పులివెందుల అసెంబ్లీ కన్వీనర్ తీరా మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర సాంస్కృతిక శాఖ విభాగం కన్వీనర్ భాను ప్రకాష్ పులివెందుల మండల బిజెపి అధ్యక్షుడు వై.నవీన్ ,బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు ,రమణారెడ్డి ,సింహాద్రిపురం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ రెడ్డి లక్ష్మయ్య, వాజ్పాయి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే చర్యలు తప్పవు : ఎస్సై కొండారెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత నియమాలలో భాగంగా పోరుమామిళ్ల పట్టణంలోని ఆటో డ్రైవర్ లతో ఎస్సై కొండారెడ్డి పోలీస్ స్టేషన్ లో సమావేశమయ్యారు. అనంతరం ఎస్సై వారితో మాట్లాడుతూ ఆటో డ్రైవర్ లు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఆటోకు సంబంధించిన అన్ని డాకుమెంట్స్ వ్యాలిడిటీ తో కలిగి ఉండాలి అన్నారు. డ్రైవర్లు ప్రతి ఒక్కరు యూనిఫామ్ ధరించాలన్నారు.ప్రయాణికులను ఆటో ఎక్కించుకునే సమయంలో మరియు వారిని దించే సమయంలో రోడ్ ఎడమ ప్రక్కకు ఆపి ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా చూడాలి. పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. ప్రయాణికులతో మర్యాధపూర్వకంగా నడుచుకోవాలన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పెంపు: ఎంపీడీవో మహబూబ్ బీ

కలసపాడు మేజర్‌న్యూస్: ప్రభుత్వమందిస్తున్న బీసీ కార్పొరేషన్ల రుణాలను అర్హులందరికీ అందజేయడానికి, లబ్ధిదారుల నుంచి వస్తున్న వినతులను దృష్టిలో పెట్టుకుని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు సహా వివిధ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో మంజూరు చేస్తున్న యూనిట్లకు దరఖాస్తుల గడువును ఫిబ్రవరి 7 నుండి 12 వ తేదీ వరకూ పెంచడం జరిగిందనీ, అర్హులైన నిరుద్యోగ యువత స్వయం ఉపాధి యూనిట్ల స్థాపన కొరకు దరఖాస్తులు ఈ నెల 12వ తేదీ వరకు పెంచడం జరిగిందని అర్హులైన వారు అప్లై చేసుకోవాల్సిందిగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబ్ బీ తెలిపారు

## బ్రహ్మంగారిమఠంలో పట్టపగలు రెచ్చిపోయిన చైన్ స్నాకర్స్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలో పట్టపగలే చైన్ స్నాకర్స్ రెచ్చిపోయారు ఒంటరిగా కనిపించిన మహిళలే లక్ష్యంగా పెట్టుకుని బంగారు ఆభరణాలు అపహరించే పని చేస్తున్నారు. బ్రహ్మంగారిమఠంలోని జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న మండ్ల నరసింహులు సతీమణి నాగమ్మ ఇంటి నుండి మఠం సెంటర్ కు రావడానికి ఆటో కోసం ఒంటరిగా ఎదురుచూస్తూ ఉండగా అటు నుండి వచ్చిన ఇద్దరు చైన్ స్నాచర్ల బైకు పైన వచ్చి ఆమె ఒంటరిగా ఉండడం గమనించి వెనుక మాటుగా ఆమె మెడలో నుండి బంగారు సరుడును లాక్కుని పరారయ్యారు దుండగులు చేసిన పనికి నాగమ్మ లబోదిబోమని భర్త నరసింహులుకు సమాచారము ఇవ్వగా వారు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై చంద్రశేఖర్ కు ఫిర్యాదు చేశారు ఫిర్యాదు అందుకున్న స్థానిక ఎస్సై హుటాహుటిన తన సిబ్బందితో కలసి దుండగులు వెళ్లిన రోడ్డు మార్గాన పరిశీలించి ఎంతో చాకచక్యంతో మండలంలోని రేకలకుంట సమీపం వద్ద చైన్ స్నాకర్స్ అయినా ఇద్దరు యువకులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు వారి దగ్గర ఉన్న విలువైన ఆభరణాలను తీసుకొని ఇద్దరిని మైదుకూరులోని సిఐ కార్యాలయానికి తరలించి కేసు నమోదు చేశారు.దోపిడీ జరిగిన కొన్ని గంటల సమయం వ్యవధిలోనే చైన్ స్నాకర్స్‌ను పట్టుకున్న స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్‌ను పలువురు అభినందించారు.

## గోపవరం మండలానికి తక్షణమే రెగ్యులర్ తహసీల్దారును నియమించాలి

### సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ డిమాండ్




గోపవరం, మేజర్‌న్యూస్ : థర్డ్ పార్టీకి ఆర్టిఐ ఇవ్వకూడదు అంటూ సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్నాయని సాకులు చెబుతున్న గోపవరం మండల తహసీల్దారుపై చర్యలు తీసుకుని, మండలానికి రెగ్యులర్ తహసిల్దారును నియమించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు సంగటి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం చంద్రమోహన్ రాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, 2005 సమాచార హక్కు చట్టం ప్రకారం ఇటువంటి సమాచారాన్ని అయినా పొందవచ్చు అని ఒకవైపు చట్టం చెబుతూ ఉంటే గోపవరం మండల ఎఫ్ఎసి తాసిల్దారు థర్డ్ పార్టీకి సమాచారం ఇవ్వకూడదని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నాయని చెప్తూ పని నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తుండడం ఎంతవరకు సమంజ సమని వారు విమర్శించారు. ఆయన తీరు ప్రభుత్వాలు కల్పించిన ప్రజల హక్కులను హరించేలా ఉన్నదని తక్షణమే ఆయనపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పథకాలకు సర్టిఫికెట్లు జారీ చేసే క్రమంలో ప్రస్తుత రెవెన్యూ డిటి గారికి తాసిల్దారుగా అదనపు బాధ్యతలు ఉండడంతో మరియు రెవిన్యూ కేసుల విషయంలో వారానికి రెండుసార్లు కోర్టుకు వెళుతూ ఉండడంతో కార్పొరేషన్ లోన్లు విడుదల చేసిన నేపథ్యంలో సంబంధిత కులం ఆదాయం సర్టిఫికెట్ల కోసం ప్రజలు రోజుల తరబడి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగవలసిన దుస్థితి ఏర్పడిందని కావున ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే గోపవరం మండలానికి రెగ్యులర్ తాసిల్దార్ ను నియమించేలా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు చంద్రమోహన్ రాజు జకరయ్య నియోజకవర్గ నాయకులు రామరాజు బాబు విజయరావు జయరామరాజు చంద్రపాల్ ప్రసాద్ చెన్నయ్య లూకయ్య మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కడప ఉక్కు మనందరి హక్కు: డివైఎఫ్ఐ




జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: కడప ఉక్కు ఇక్కడి ప్రాంత ప్రజల హక్కు అని పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కడప ఉక్కుకు బడ్జెట్ లో నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ శనివారం స్థానిక ఎస్సి కాలేజి హాస్టల్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ కడప ఉక్కు ఆంధ్రుల హక్కు అని అన్నారు .కడప ఉక్కు భిక్ష కాదని ఇది మనందరి హక్కు అని అన్నారు.విభజన చట్టంలో స్పష్టంగా రాసుకున్న ఎందుకు అమలుపరచడం లేదన్నారు.అనాదిగా కడప ఉక్కుకీ అన్యాయం జరుగుతూనే వుందని అన్నారు.ప్రభుత్వాలు మారుతున్న,ముఖ్యమంత్రులు మారుతున్న కడప ఉక్కు రాత మారడం లేదన్నారు.కడప ఉక్కు ఇక్కడి యువత ఆశగా ఎదురు చూస్తున్నారు అన్నారు.కరువుతో అల్లాడుతున్న రాయలసీమ ప్రాంతంలో కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ఎంతో అవసరమని చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తద్వారా ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అన్నారు.కార్యక్రమంలో చంద్ర,అశోక్,పవన్,చంద్ర, రాజు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లపల్లి శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ



వేంపల్లి, మేజర్‌న్యూస్: కుప్పాల పల్లె గ్రామంలో తాళ్లపల్లి శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో నూతన ధ్వజస్తంభ,విమాన కలిశ, పోతురాజు,సింహ వాహన నూతన విగ్రహ ప్రతిష్టా, కుంభాభిషేక మహోత్సవాలు ఘనంగా నిర్వహించామని ఆలయ నిర్వాహకులు బంకా సోమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ ఉత్సవాలు 6వతేదీ నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 6వ తేది గణపతి పూజ, గోపూజ, సంకల్పం,దీక్షా ప్రవేశం, రక్షాబంధనం,అఖండ దీప స్థానం, మహా మంగళ హారతి,7వ తేది ప్రాతఃకాల పూజలు,వేద పారాయణ జపనుష్టానము,గణపతి హెూమము, చండీ రుద్ర హెూమము, ధ్వజదేవతా హెూమములు,మహాస్నపనం, ఆదివాస హెూమాలు,దీక్షా హెూమములు,8వ తేది నవగ్రహ మూలమంత్ర హెూమములు, ప్రతుష్టాంగ హెూమాలు,యంత్ర ప్రతిష్టాపన,నూతన శ్రీ గంగమ్మ విగ్రహ ప్రతిష్టాపనము, పూర్ణాహుతి, యజమాన అభిషేకం, నివేదన, మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదాలు వినియోగం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి గంగమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చెక్కభజన,కోలాటం,వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు.

## కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని రాయలసీమలో ఏర్పాటు చేయాలి

### డాక్టర్ ఎన్. తులసి రెడ్డి



వేంపల్లి మేజర్ న్యూస్: కృష్ణా నది మీద నిర్మితమైన,నిర్మాణ,లో వున్న తెలుగు గంగా,గాలేరు – నగరి,హంద్రీ నీవా,వెలుగొండ తదితర ప్రాజెక్టులన్నీ శ్రీశైలం జలాశయం ఆధారంగా వున్నాయనీ శ్రీశైలం జలాశయం రాయలసీమ ప్రాంతంలో వుందన్నారు. కృష్ణా నది మీద వున్న ప్రాజెక్టుల నిర్వహణ బోర్డు పరిధిలో వుంటుందనీ కావున కృష్ణా బోర్డు కార్యాలయాన్ని విజయవాడలో కాకుండా రాయలసీమలో శ్రీశైలం జలాశయం కు సమీపంలో ఏర్పాటు చేయడం సమంజసం అన్నారు.ఈ కోణం లో రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలన్నారు.

**మంత్రులకు ర్యాంకింగ్స్ సెల్ఫ్ గోల్**

చంద్రబాబు మంత్రులకు ర్యాంక్కులు ఇవ్వడం సెల్ఫ్‌గోల్‌తో సమానమాన్నారు. ర్యాంకింగ్‌ను వ్యక్తిగతంగా మంత్రులకు చెప్పాలనీ అలా కాకుండా టాం టం చేయడం సమంజసం కాదున్నారు. ర్యాంకింగ్‌లో ముఖ్యమంత్రికి 6, లోకేష్‌కు 8, పవన్‌కు 10 ర్యాంక్ రావడం ద్వారా ప్రజల్లో, కార్యకర్తల్లో, మిగతా మంత్రుల్లో వారీ పట్ల చులకన భావం వస్తుందన్నారు.

## తీన్మార్ మల్లన్న పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### డిఎస్పి మురళికి ఫిర్యాదు రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ అధ్యక్షులు సురేంద్ర



పులివెందుల, మేజర్‌న్యూస్ : తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజిక వర్గంపై చేసిన అనుచిత అసభ్య పదజాలాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాజ్యాంగ విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిఎస్పి మురళికి ఫిర్యాదు చేయడం జరిగిందని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ అధ్యక్షులు సురేంద్ర పేర్కొన్నారు. వివరాలలోకి వెళ్తే ఫిబ్రవరి 2వ తేదీన వరంగల్ బీసీ యుద్ధ భేరి సభలో తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ తన రాజకీయ స్వార్థం కోసం ఓసీలను ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ ఆర్సిడిఎస్ అధ్యక్షులు సురేంద్ర రెడ్డి తీవ్రంగా ఖండించారు. పెద్దల సభలో ఉండి, రాజ్యాంగంపై ప్రమాణం చేసి అన్ని సామాజిక వర్గాలను సమానంగా చూడవలసింది మరచి, రెడ్డిల ఆత్మ అభిమానం మనోభావాలు దెబ్బతినే విధంగా చేసిన వ్యాఖ్యలు, ముఖ్యంగా చట్టబద్ధంగా 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించిన 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తొలగించాలని, రెడ్డిలపై అసభ్య పదజాలాన్ని వాడుతూ, రెడ్లు అంతా కుక్కల గుంపు, రెడ్లు మా మూత్రం తాగుతారు అనడం మీకు ఇదే చివరి అవకాశం అనడం మీరు పరాయి వాళ్ళని వ్యాఖ్యానించడం సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించడం అంతేకాకుండా సభాముఖంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం చేస్తున్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టే విధంగా మాట్లాడడం జరిగింది. దీనిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పులివెందుల డిఎస్పి మురళి నాయక్‌కి విన్నవించుకోవడం జరిగింది. మల్లన్న పై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ డిపార్ట్మెంట్‌ను ఆర్సిడిఎస్ సంఘ అధ్యక్షులు సురేందర్ రెడ్డి కోరడం జరిగింది. ప్రతి రెడ్డి తన దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో మల్లన్న పై ఫిర్యాదు చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు యరపురెడ్డి సురేంద్రారెడ్డి, రాయలసీమ కన్వీనర్ చప్పిడి జగదీశ్ రెడ్డి, ఆంధ్రీ శివ లోకేష్ రెడ్డి, రెడ్డి ప్రముఖులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో బీజేపీ గెలుపు పై దాసరి రవిశంకర్ హర్షం వ్యక్తం



వేంపల్లి, మేజర్‌న్యూస్: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 25 సంవత్సరాల తర్వాత బిజెపి ప్రభుత్వం అధికా రంలోకి రావడం పట్ల జనసేన పార్టీ పులి వెందుల నియో జకవర్గ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు గతంలో ఆప్ అధికారంలో ఉన్న ప్పుడు ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని చెప్పారు.ఇటు మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ పై విశ్వాసం తగ్గందని, కాంగ్రెస్ పార్టీ పై కూడా ప్రజలకు నమ్మకం లేక పోవడం తోనే ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ఢిల్లీ ప్రజలు బలపరచడమే కాకుండా బిజెపిని అధికారంలోకి తెచ్చారని చెప్పారు.బిజెపి ఘన విజయం పై డిల్లీ ప్రజలకు దాసరి రవిశంకర్ ధన్యవాదాలు తెలిపారు.

## రేపు శ్రీ ఈశ్వరీ దేవి మఠంలో వేలం పాటలు

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఈశ్వరి దేవి మఠం నందు ఈనెల 10న మధ్యాహ్నం 3 గంటలకు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు. శ్రీ ఈశ్వరి దేవి మఠం కార్య నిర్వహణ అధికారి బివి .జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ వేలం పాటలు శ్రీ ఈశ్వరీ దేవి మఠం మఠాధిపతి శ్రీ వీరశివ కుమార స్వాములవారి సమక్షంలో జరుగును. మఠం నందు భక్తులు సమర్పించుకున్న కొబ్బరి చిప్పలు వసూలు చేసుకొని హక్కునకు 50,000 డిపాజిట్ చెల్లించవలెనని, మరుగుదొడ్లు నిర్వహణ రుసుము వసూలు చేసుకునే హక్కునకు 30000 డిపాజిట్ మఠం నందు భక్తుల సమర్పించు తలనీనాలు వసూలు చేసుకునే హక్కు నాకు 25 000 డిపాజిట్ చెల్లించవలెను, పాదరక్షకులు భద్రపరచుకొను హక్కునుకు 10000 డిపాజిట్ అలాగే అమ్మవారి చీరలు 2000 డిపాజిట్ పాట ముగిసిన వెంటనే డిపాజిట్‌తో కలిపి వంతు పైకము వెంటనే చెల్లించవలెను. అట్లు చెల్లించని పక్షమున వారు కట్టిన డిపాజిట్ పైకము అపరాధము కింద జమ చేసి పాట రద్దుచేసి తిరిగి వేలం వేయబడును మిగిలిన వేలంపాట షరతులు మఠం కార్యాలయం నందు సంప్రదించాలన్నారు.హెచ్చుపాటదారుడు 1-4-2025 నుండి 31-3-2026 వరకు హక్కునకు స్వాధీనపరచుకొనవలెను. డిపాజిట్ నగదు రూపంలో చెల్లించవలెను. వివరాలు కొరకు 98496171 79 నెంబరును సంప్రదించాలన్నారు.

# రాజధానిలో బిజెపి గెలుపు సంబరాలు చేసుకున్న కార్యకర్తలు



వేంపల్లి, మేజర్‌న్యూస్: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో దాదాపు 25 సంవత్సరాల తర్వాత భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉందని వేంపల్లి మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ముందు నుండీ చెబుతున్నట్లుగా ఢిల్లీ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారన్నారు. ఆమ్ ఆద్మీ అనే పార్టీ అవినీతికి వ్యతిరేకంగా ఏర్పడిన పార్టీ, కానీ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వాల్ లిక్కర్ స్కాం అవినీతిలోనే కూరుకు పోయారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేదనీ ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో లేనిపోని అపోహలను సృష్టిస్తూ, ప్రజల మధ్య అలజడి సృష్టిస్తూ ఓట్లు దండుకోవాలనుకుంటే అది ఇకమీదట జరగదన్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధ్యతగల ప్రతిపక్ష పార్టీగా ఉంటూ ప్రజల సమస్య పైన పోరాడాలని అన్నారు. ఈ అఖండ విజయం కోసం కృషి చేసినటువంటి ప్రధానమంత్రి మోడీ, అమిత్‌షా, జెపి నడ్డా, ఢిల్లీ బిజెపి నేతలకు, కార్యకర్తలకు మరియు హస్తిన ప్రజలకు వేంపల్లి బిజెపి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు. తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు రామచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షురాలు పెదపల్లి సుష్మ , జిల్లా వాణిజ్య అధ్యక్షులు దొంతు సుమన్, రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యుడు సునీల్ కుమార్, ప్రసాద్ రెడ్డి, చరణ్, రంగారెడ్డి, మేడ ప్రదీప్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గండి అంజన్న ను దర్శించుకున్న ఎమ్మెల్సీ సతీమణి ఉమాదేవి



చక్రాయపేట మేజర్‌న్యూస్: గండి క్షేత్రంలో వెలసిన శ్రీ వీరాంజేయస్వామినీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ సోదరి మణి ఆయన బావ వెంకటరెడ్డిలు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామిలు స్వామి దర్శనం చేపించి తీర్థ ప్రసాదాలు అందజేశారు స్వామివారి ఆశీస్సులు ఉండేలా వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకటసుబ్బయ్య, మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, కావలి భానుకిరణ్ రాయల్, నాగముని టీడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరామ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



చాపాడు, మేజర్‌న్యూస్ : చాపాడు మండలం నక్కలదీన్నె గ్రామంలో శనివారం జరిగిన శ్రీరాములవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆయన తనయులు వైయస్సార్సీపి సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, శెట్టిపల్లి అశోక్ రెడ్డి, శెట్టిపల్లె దుశ్యాంత్ రెడ్డిలు, వారి కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు, వీరితో పాటు చాపాడు మండల వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# అంతర కళాశాల పోటీలలో సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల విజేత



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: యూనివర్సిటీ స్థాయి బాల్ బాడ్మిం టన్ పోటీలలో సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల జమ్మలమడుగు విద్యార్థులు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. యూనివర్సిటీ స్థాయి పోటీలు కమ లాపురంలోని సిఎస్ఎస్ఆర్, ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కళాశాలలో జరిగాయి. ఈ పోటీలలో జిల్లా స్థాయిలో అన్ని కళాశాలలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీల్లో వివిధ కళాశాల విద్యార్థుల మధ్య హెూరాహెూరీ పోటీ నడుమ ఫైనల్స్ కు యూనివర్సిటీ టీం పైన సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయం సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. రెండో స్థానంలో యోగి వేమన యూనివర్సిటీ టీం పొందింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి యూనివర్సిటీ ప్రిన్సిపాల్ రఘురాం రెడ్డి మరియు యూనివర్సిటీ స్పోర్ట్స్ డైరెక్టర్ రామ సుబ్బారెడ్డి చేతుల మీదుగా ఎస్పీ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెడల్స్ సర్టి ఫికెట్ టోర్నమెంట్ ట్రోఫీ 5000 నగదు బహుమతి ని అందజేయడం జరిగింది. ఎస్పీ కళాశాల కరస్పాండెంట్ పాల నాగేశ్వర్ రెడ్డి టీం కెప్టెన్ ప్రేమ్ కుమార్‌ను, ఇతర ప్లేయర్స్‌ను అభినందించడం జరిగింది. క్రీడల్లో మరింత రాణించడానికి మంచి అవకాశాలు కల్పిస్తామని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు కార్యక్రమంలో టీం మేనేజర్ ఎన్.సి.సి ఆఫీసర్ లెఫ్టినెంట్ రాజు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

కమలాపురం, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తులసమ్మ తెలిపారు శనివారం ఆమె మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి మరియు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ (ఇంగ్లీష్ మీడియం)లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు చేయడానికి మార్చి 06 వ తేది వరకు అవకాశం ఉందన్నారు ఈ గురుకుల విద్యాలయాలు ప్రత్యేకంగా పేద, నిరుపేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఒక గొప్ప అవకాశం అని వీటిలో విద్యార్థులకు క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, మంచి ఆరోగ్యం మరియు మంచి జీవన శైలి నేర్చుకోవచ్చు అన్నారు ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్య పౌష్టికాహారం ఉచిత పుస్తకాలు, యూనిఫారాలు, బూట్లు స్పోర్ట్స్ క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం, జీవిత నైపుణ్యాలు, తదితర అనేక సౌకర్యాలు కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. దరఖాస్తు ప్రక్రియ అంత ఆన్లైన్లో ఉంటుందని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు ఇతర వివరాలకు దగ్గరలో ఉన్న గురుకుల పాఠశాల సంప్రదించాలన్నారు.

# ఏడుకొండల స్వామి వ్రతం కార్యక్రమం



పోరుమామిళ్ల, మేజర్ న్యూస్ : పోరుమామిళ్ల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు శనివారం ఏడుకొండల స్వామి వ్రతం కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళా మండలి నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, క్యాషియర్, వైస్ ప్రెసిడెంట్లు, కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షులు సెక్రెటరీ క్యాషియర్ కమిటీ సభ్యులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కామసముద్రం గ్రామంలో పులి కనిపించిందన్న అధికారులు మాత్రం నిర్లక్ష్యం

లింగాల మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని కామసముద్రం గ్రామంలో శనివారం 1:00 సమయంలో పులి కనిపించినట్టు కామసముద్రం గ్రామస్తులు తెలిపారు. కామసముద్రం గ్రామంలో ఉత్తర దిశగా బలపనూరు గ్రామం నుండి ఇమకుంట్ల వెళ్లే దారిలో గరుగు మీద కనిపించినట్టు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులకు సింహాద్రిపురం నుండి కామసముద్రం వస్తున్న ఒక తెల్లవాయిల వ్యాపారస్తుడు బండి ఆపి చూసినట్టు అక్కడున్న రైతులతో అదిగో ఒకటి పెద్దపులి, రెండు పులిపిల్లలు, పోతున్నాయని అక్కడ ఉన్న రైతులతో చూపించినట్టు, వీరు కమటం సుబ్బారెడ్డి, ఆది నారాయణ, రాజు, రైతులు అన్నారు. అదే గ్రామానికి చెందిన రామాంజల్ రెడ్డి ఫారెస్ట్ వారికి ఫోన్ చేసి కామసముద్రం గ్రామంలో పులి సంచరిస్తున్నట్టు ఫారెస్ట్ వారికి తెలియజేశారు. వారు సాయంకాలము వచ్చి ఇక్కడ అరటి తోటలు మాత్రం చూసి వెళ్లారు. ఫారెస్ట్ ఆఫీసర్ మహబూబ్ బాషా మాట్లాడుతూ ఇక్కడ పులి పులి అడుగుజాడలు లేవని ఆయన అన్నారు. కామసముద్రం రైతు రామాంజనేయులు మాట్లాడుతూ అక్కడ ఎక్కువగా అరటి తోటలో ఉన్నందున ఉదయం నుండి సాయంత్రం వరకు రైతులందరూ ఆ తోటలలో పనులు చేసుకుంటూ ఉంటారు. ఈ పులులు కనిపించడం వల్ల ఆ తోటలలోకి రైతులు వెళ్లాలన్న భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ఆ ఫారెస్ట్ అధికారులుతో అరటి తోటలలో పులి అడుగులు ఉంటాయి చూడండి సార్ అంటున్న వారు మాత్రం ఆ అరటి తోటలోకి మాత్రం వారు వెళ్లారు కానీ మీరు రైతులు వెళ్ళండి అంటున్నారు. ఫారెస్ట్ ఆఫీసర్లు మాత్రం ఇంత నిర్లక్ష్యం వివరిస్తున్నారు. అలాగే గత వారం కిందట బలపనూరులో పులి పిల్లలు కనిపించాయని రైతులు అన్నారు. అదే రెండు మూడు రోజుల క్రితం రామాపురం గ్రామంలో పందుల దాడి ఎక్కువైందని రైతులు తోటకు కరెంటు పెడితే అక్కడ పులి కరెంటు తీగ తగులుకొని చనిపోయి రైతులు ఆ పులిని పాతి పెట్టారని మళ్లీ పోలీస్ అధికారులు ఆ పులిని బయటికి తీసి ఆ రైతు మీద కేసు నమోదు చేసినట్టు తెలిసిన విషయమే ఇలా కరెంటు పెట్టి చనిపోయిన రైతుపై కేసు పెడతారు. ఇలా పులి కనిపించింది అని చెప్పినా ఏ అధికారి చూసిచూన్నట్టు వెళ్తున్నారు. కానీ ఒక రైతైన పులి నోట్లో పడితే కానీ రైతుల కష్టాలు అధికారులకు తెలియదు ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు, అటవీ అధికారులు, పోలీస్ అధికారులు, నిర్లక్ష్యం వహించి ఈ ప్రాంతాలలో ఎక్కడ ఉన్నా ఆ పులి, పులి పిల్లలు పట్టుకొని బంధించాలని గ్రామస్తులు కోరుతున్నారని రామానుజన్ రెడ్డి తెలిపారు.

# కమలాపురంలో బీజేపీ నేతల సంబరాలు



కమలాపురం, మేజర్‌న్యూస్: ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేయడంతో ఆ పార్టీ నేతలు కమలాపురం పట్టణంలో సంబ రాలు జరుపుకున్నారు. శనివారం స్థానిక రామాలయం వద్ద బీజేపీ జెండాలు చేతపట్టి టపాసులు పేల్చి జై బీజేపీ, జై మోదీ అంటూ హర్ష ధ్వనులు పలికారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై బీజేపీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 12 ఏళ్ల ఆమ్ ఆద్మీ పార్టీ అరాచక పాలనకు స్వస్తిపలికి అభివృద్ధికి పట్టం కట్టారని స్థానిక నాయకులు విమర్శించారు. దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉందని బిజెపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు చూసి ప్రజలు బిజెపికి పట్టం కడుతున్నారన్నారు. రానున్న కాలంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి అనేక విజయాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రశాంతి విజయభాస్కర్ పాల్గొన్నారు.

# బాలికలకు సమాజం పై అవగాహన




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని వెలమవారి పల్లి లో ఉన్న బిసి బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాల నందు బాలికలకు సమాజంలో బాలికలపై జరుగుతున్న అరాచకాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సిఐ నరసింహులు మాట్లాడుతూ తమతో ఎవరు ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు అన్న విషయంపై గమనించి వారి ప్రవర్తన కాస్త ఇబ్బందిగా మరియు అనుమానంగా ఉంటే వెంటనే తల్లిదండ్రుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్ కళాశాలల సాఫ్ట్బాల్ విన్నర్‌గా కమలాపురం విద్యార్థులు

## కళాశాల చైర్మన్ సివి రాజగోపాల్ రెడ్డి





కమలాపురం మేజర్ న్యూస్ : ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించినప్పుడే క్రీడ రంగంలో గుర్తింపు వస్తుందని డిగ్రీ కళాశాల చైర్మన్ సివి రాజగోపాల్ రెడ్డి తెలిపారు శనివారం డిగ్రీ కళాశాల జరుగుతున్న అంతర్ కళాశాల క్రీడా పోటీలు ఘనంగా ముగిశాయి విజేతలకు మిమెంటల్ ప్రశంస పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు గుర్తుపెట్టుకోవాల్సిన విషయం గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు నేడు ఓటమి రేపు గెలుపుకు నాని ఓటమి చెందిన అంత మాత్రాన చింతించాల్సిన అవసరం లేదన్నారు స్పోర్ట్ అనేది దైనందిన జీవితంలో భాగం కావాలని వాటికి దూరంగా ఉన్నందునే నేటి కాలంలో చిన్న వయసులోనే షుగర్, గుండె జబ్బులు వస్తున్నాయన్నారు. క్రీడలతో సభ్యత, సంస్కారంతో పాటు మంచి గుర్తింపు లభిస్తోందన్నారు. దీనికి తోడు పురుగు మందులతో పండించిన ఆహారాన్ని తినడం వల్ల మరింత ఆనారోగ్యానికి గురవుతున్నారన్నారు. అందుకే మన శరీరాన్ని బట్టి వాకింగ్, డ్యాన్సింగ్, జిమ్, వ్యాయామం, క్రీడలు ఏదో ఒకటి చేయాలన్నారు.. గ్రామీణ ప్రాంతంలో కళాశాల ఏర్పాటు చేసి అన్ని వసతులు కల్పించి అటానమస్ సాధించిన కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటి వరకు ఈ కళాశాల విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో 15 పతకాలు సాధించడం గర్వకారణమని, ఇంతేగాక కళాశాల చైర్మన్ క్రీడాకారులకు రూ. 25 లక్షలు ప్రోత్సాహాన్ని అందించడం అభినందనీయమన్నారు. రానున్న కాలంలో ఏసియన్ గేమ్స్ లో ఇక్కడి విద్యార్థులు ఆడతారని నాకు నమ్మకం ఉందన్నారు. పోటీతత్వంతో ఆడాలని, గెలుస్తానే పొంగిపోయి పరిధిని దాటవద్దని, ఓటమి చెందుతానే కుంగిపోయి విధ్వంసం సృష్టించరాదన్నారు. గొప్ప వ్యక్తిగా వర్ధిల్లాలన్నా, పది మందికి ఆదర్శంగా ఉండాలన్నా మనం పక్కవారితో కలిసి ఆడి ఓడి, గెలవాలన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా బ్యాడ్మింటన్, హ్యాండ్ బాల్, సాఫ్ట్బాల్ పోటీలు నిర్వహించారు. శ్రీ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు నువ్వానేనా అన్నట్లు ఉత్సాహంగా ఆడారు. మా కళాశాలలో పోటీలు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులకు ప్రోత్సాహాన్ని అందించే అన్ని వేళలా సిద్ధంగా ఉంటానన్నారు. డిగ్రీ కళాశాలలోని పురుషుల విభాగంలో విన్నర్స్ మరియు మహిళల విభాగంలో రన్నర్స్ గా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా హ్యాండ్ బాల్ పోటీలలో అమ్మాయిలు మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. గత రెండు రోజులుగా ఈ కళాశాలలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు అవకాశం కల్పించిన యోగి వేమన యూనివర్సిటీ బృందానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు రెండు రోజులపాటు కళాశాలలో క్రీడాకారులకు మంచి వసతి కల్పించామని మా కళాశాలలో ఎలాంటి క్రీడలను నిర్వహించిన అందుకు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి వినోద్ కుమార్, ఐ కి ఏసీ కోఆర్డినేటర్ వినయ్ కుమార్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పల్లా కృష్ణ, పిడి అద్భుత కుమార్, ఎన్సిసి కెప్టెన్ ప్రదీప్ కుమార్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం లక్ష్మయ్య, వై నాగ శిల్పా దేవి, మరియు అధ్యాపకులు ఎం ప్రవళిక, కే జ్యోతిర్మయి, విజయభారతి, ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

# లీవ్ ఇన్ ఏ హెల్త్ స్పేస్ డిజైన్ కాంటెస్ట్‌లో నారాయణ ప్రతిభ




రాయచోటి, మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 8 అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరుకి చెందిన శ్రీ నారాయణ విద్యాసంస్థలు చదువుకుంటున్న ఎనిమిదో తరగతి విద్యార్థులు పంపిన ఈ ప్రాజెక్టు ప్రపంచంలో మొదటి స్థానానికి ఎంపిక కావడం చాలా గర్వకారణం అని అన్నమయ్య జిల్లా నారాయణ విద్యాసంస్థల ఏజీఎం శంకర్ రెడ్డి శనివారం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాసా కు పంపిన లీవ్ ఇన్ ఏ హెల్త్ స్పేస్ ప్రాజెక్ట్ ప్రపంచంలో మొదటి స్థానానికి ఎంపికైన మా సంస్థ ఎంతో ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. రైల్వే కోడూరు నారాయణ విద్యా సంస్థల ప్రిన్సిపాల్ వెంకట సుధీర్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు కోసం అహర్నిశలు కష్టపడుతూ మా ఎనిమిదవ తరగతి విద్యార్థులు కే శాన్వి జి రితిక, డి మదివో ప్రియ సుహేళ అనురాధ లాస్య సిబ్బంది డి నరేష్ ఆర్ ఐ మల్లికార్జున సంపత్ కుమార్ విద్యార్థిని తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కుంభమేళ పవిత్ర జలముతో నరసింహస్వామి ప్రత్యేక అభిషేకం




బద్వేల్, మేజర్‌న్యూస్: కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మాఘమాసం ఆరంభంతో రెండవ శనివారం సందర్భంగా స్వామి వారికి కుంభమేళ పవిత్ర జలం అలాగే కాశీ క్షేత్రం నుంచి పలు రకాల నది జలాలతో స్వామి వారికి పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ విశేషంగా అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగినది,ఈ అభిషేక కార్యక్రమంలో పలువురు ప్రముఖులు భక్తులుపాల్గొని స్వామివారి అభిషేకం పూజా కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం స్వయంభు నరసింహ స్వామిని వివిధ రకాల పూలతోప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిఆలయ సమీపంలో రోజురోజుకు పుట్ట పెరుగుతూ ఉందిఅని అదేవిధంగా గత౦ండు వారాల నుంచి స్వయంభు లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ సమీపంలో కాలక్రమైన ప్రతి దినం కొద్ది భాగం పుట్ట పెరగటం జరిగినది విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల భక్తులు స్వామివారిని అదేవిధంగా పుట్టను దర్శించుకుని భక్తులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టను దర్శించుకున్న భక్తులుపెరిగిన భాగం ఆకారం భక్త ప్రహ్లాదుని రూపంలో ఉన్నది అలాగే ఆకారం చూడటానికి చాలా చక్కగా చూస్తు ఉంటే మనసులో ఏదో తెలియని ప్రీతిగా ఉన్నది అని దర్శించుకున్న భక్తులు తెలియజేశారు, అదే ఆకారమును పలువురు ప్రముఖులు వీడియో కాల్ ద్వారా స్వామి వారిని దర్శించుకుని వారికి జరిగిన మేలును తెలియజేసారు, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అన్నదాన కార్యక్రమం కైంకర్యం నిర్వహించినవారు, వల్లెరవారి పల్లె గ్రామానికి చెందిన మూరంరెడ్డి. సుబ్బరామి రెడ్డి ధర్మపత్ని రమణమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వామి వారి దర్శించుకుని అనంతరం భక్తులు అన్నదాన ప్రసాదాన్ని ఆరగించారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

# నీటిలో మునిగి ఇద్దరు యువకులు మృతి

## నేపాలికి చెందిన యువకులుగా గుర్తింపు

వల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఆదినిమాయపల్లి ఆనకట్ట డ్యామ్ నీటిలో మునిగి నేపాలికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది, వివరాల్లోకెళ్తే చెన్నూరు మండల పరిధిలోని చెన్నూరు శివరాం దమ్ బిర్యానీ హోటల్లో పనిచేస్తున్న నేపాలికి చెందిన యువకులు శనివారం హోటల్ సెలవు అయినందువలన సరదాగా ఆదినిమాయపల్లి డ్యామ్ లోకి మునగడానికి వెళ్లి ప్రమాదవశాత్తు బినయ్, బిరేంద్రలు నిటీలో మునిగిపోయారు, విషయం తెలుసుకున్న సిఐ రోషిన్, ఇంచార్జ్ ఎస్సై ప్రతాప్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులు, ఫైర్ సిబ్బంది, స్థానిక జాలర్లతో ముమ్మరంగా నీటిలో వెతికించి వారిని బయటికి తీశారు, అప్పటికే వారు మృతి చెందగా పోస్టుమార్టం నిమిత్తము కడప రిమ్స్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు





# మహిళ అదృశ్యం



కమలాపురం, మేజర్‌న్యూస్ : క్రాస్ రోడ్ లో నివాసం ఉంటున్న పేర్ల భార్గవి(32) రమణారెడ్డి, శుక్రవారం మధ్యాహ్నం నుండి కనిపించడం లేదు అని కమలాపురం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ భార్గవి శుక్రవారం నుంచి మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని ఆమె భర్త రమణారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఇంటి నుండి బయలుదేరి మధ్యాహ్నం ఆటోలో కడపవైపుకు వెళ్లిన ఇట్లు సమాచారం వచ్చిందన్నారు ఇంటి నుంచి బయటకు వెళ్లే సమయంలో పంజాబీ డ్రెస్ బ్లూ కలర్ డ్రెస్ సిమెంట్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నది కుటుంబ సభ్యులు తెలిపారు అన్నారు ఆచూకీ తెలిసినవారు కమలాపురం ఎస్సై 9121100532, కమలాపురం సిఐ 9121100529 కు తెలియజేయగలరు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు..

# జాకట వరలక్ష్మి మరణంపై అనుమానంతో కేసు నమోదు

చాపాడు మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని వెదురూరు రాజుపాలెం గ్రామ నివాసి వివాహిత జాకట వరలక్ష్మి(28), భర్త. శ్రీకాంత్, కులం ఎస్సీ మాల మరణం పైన అనుమానంతో వరలక్ష్మి అన్న ఇచ్చిన పిర్యాదుతో చాపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. వివరాలల్లోకి వెళితే వరలక్ష్మి ఆరోగ్యం సరిలేక శనివారం తెల్లవారుజామున 03.00 గంటలకు ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించింది, ఆమె మరణంపై అనుమానం ఉన్నట్లు ఎర్రగుంట్ల మండలం తిప్పలూరు గ్రామానికి చెందిన వరలక్ష్మి అన్న ఓబుల్ కుమార్ చాపాడు స్టేషన్లో శనివారం ఫిర్యాదు ఇవ్వడంతో చాపాడు ఎస్.ఐ కె.చిన్న పెద్దయ్య జాకట శ్రీకాంత్ పై మరియు శ్రీకాంత్ తల్లి మరియమ్మ పైన కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తిని కలిసిన ఎస్.రెడ్డి సాహెబ్



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లి కోర్టు ఆవరణంలో నూతనంగా నిర్మించిన అడిషనల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు నూతన భవనం ప్రారంభోత్సవానికి శనివారం భారతదేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయమూర్తి సరస వెంకట నారాయణ భట్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ న్యాయమూర్తిగా సుప్రీంకోర్టులో సరస వెంకటనారాయణ భట్ కీలక భూమిక పోషిస్తున్నారన్నారు.ఇటువంటి జడ్జిల వల్ల భారతదేశ న్యాయవ్యవస్థ కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని తెలిపారు.అటువంటి గొప్ప వ్యక్తులను కలుసుకోవడం తనకు ఎప్పుడు ప్రత్యేకమేనని ఆయన వెల్లడించారు. అదేవిధంగా ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాగూర్ మదనపల్లికి రావడం సంతోషదాయకమన్నారు.

# ఢిల్లీ పీఠంపై బిజెపి జెండా

### విజయోత్సవ సంబరాల ఆహ్వానం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక టోల్గేట్ వద్ద బిజెపి పార్టీరైల్వేకోడూరు మండల అధ్యక్షులు సాయం శ్రీధర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ విజయపరంపరలో భాగంగా ఈరోజు డిల్లీ గడ్డపై అఖండ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం, కోడూరు పట్టణంలో టోల్ గేట్ సర్కిల్ వద్ద మండలాధ్యక్షులు సాయం శ్రీధర్ ఆధ్వర్యంలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సాయం శ్రీధర్ మాట్లాడుతూ పీఎం నరేంద్రమోడీ పరిపాలన దక్షత ముందుచూపు దేశంలో సుస్థిర, సమర్థవంతమైన పాలన పట్ల ప్రజలు ఆకర్షితులై ఢిల్లీ పీఠాన్ని కట్టబెట్టారని సంతోషం వ్యక్తపరిచారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యులు రామసుబ్బారెడ్డి, జయప్రకాశ్ నారాయణ వర్మ, శంకర్ రాజు, వాచర్ల సుబ్బారావు, కాలప్ప గారి రాము, బాలసుబ్రమణ్యం, సాయి ఆచారి, అందరివాడు సుబ్బారావు, దరిసా వెంకటరెడ్డి ,సుగవాసి మల్లికార్జున, రమేష్, మరియు బిజెపి శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఫలితాల్లో భాజపా ఘనవిజయం

### – బి.కొత్తకోటలో భాజపా నాయకులు,కార్యకర్తలు సంబరాలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** శనివారం వెలువడిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ సంచలన విజయం సాధించింది.ఈ నేపథ్యంలో బి.కొత్తకోటలో కూటమి నాయకులు టపాకాయలు కాల్చి,స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని,బిజెపి విధానాల పట్ల ప్రజలు ఆకర్షితులై అన్నిరాష్ట్రాల్లో బిజెపిని ఆదరి స్తుండడం శుభసూచికమన్నారు.10 ఏళ్లపాటు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.దీంతో మోడీ పాలనపట్ల నమ్మకంతో ప్రజలు భాజపాకు అధికారాన్ని కట్టబెట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపి టీడీపీ కూటమి నాయకులు,పసుపులేటి గోపి,శోభ,రవి, గంజి మోహన,ఎండి మస్తాన్,మద్దిరెడ్డి,అశోక్ ,సిద్ధారెడ్డి,శివా రెడ్డి మస్తాన్ రెడ్డి,దుర్గారెడ్డి,తాతప్ప,హరినాథ్ రెడ్డి,రమేష్, బాలకృష్ణ, మల్లికార్జున, ప్రభా కర, మహేష్,గణేష్,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన తంబళ్లపల్లె తెలుగుదేశం నాయకులు



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** విజయవాడ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసి తంబళ్లపల్లి నియోజకవర్గంలో కొందరు అనవసర దుష్ప్రచారం చేసి ప్రజలను అయోమయం స్థితికి గురిచేస్తున్నారని వివరించారు. నియోజకవర్గంలో దాసరిపల్లి జయచంద్ర రెడ్డి అనేక అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తున్నారని,దానికి నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.దాసరిపల్లి జయచంద్ర రెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటున్నారని మరియు వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలియజేశారు.అందించిన వినతిపత్రంపై పల్లా శ్రీనివాసరావు మరియు క్రమశిక్షణ కమిటీ సానుకూలంగా స్పందించి ఎప్పటికప్పుడు నియోజకవర్గం యొక్క స్థితిగతులను అధిష్టానానికి తెలుస్తున్నాయని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరపున జరిగే కార్యక్రమాలు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలోనే జరగాలని మరియు దుష్ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర టిడిపి బీసీ సేల్ అధికార ప్రతినిధి గుత్తి కొండ త్యాగరాజు,మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కె.వి.రమణ,మాజీ సర్పంచ్ ఎర్రగుడి సురేష్,భజంత్రీ రామాంజనేయులు,శేఖర్‌రెడ్డి,నీటిసంఘం జయ చంద్రరెడ్డి,గంజిమోహన,విశ్వనాథ్ రెడ్డి,దేరంగుల నారాయణ,రఘుపతినాయుడు, ఆనంద రెడ్డి, రెడ్డప్పరెడ్డి, మొటుకు శివ,కట్టా సురేంద్ర నాయుడు, సంపతి కోట కిట్టన్న, చంద్రమోహన్ రెడ్డి,బోర్లపల్లి శ్రీనివాసులు రెడ్డి,కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# బ్యాంక్ సెక్టారులో ఇంజనీరింగ్ విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు

### – మిట్స్ కళాశాలలో అతిథి ఉపన్యాసం






**కురబలకోట,మేజర్‌న్యూస్ :** అంగళ్లు సమీపంలోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగము వారు కళాశాల అల్యూమిని సెల్ వారి ఆధ్వర్యంలో శనివారం కెరీర్ ఆపర్చునిటీస్ ఇన్ ఐ.టి అండ్ బ్యాంకింగ్ ఇండస్ట్రీస్ అనే అంశంపై అతిథి ఉపన్యాసాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి కె.అనిల్ కుమార్ రెడ్డి,డిప్యూటీ మేనేజర్,హెచ్.డి.ఎఫ్.సి బ్యాంకు,రాయచోటి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలతోపాటు బ్యాంకింగ్ సెక్టారులో గల ఉద్యోగావకాశాల గురించి వివరించారు.బ్యాంకు జాబ్స్ సాధించడానికి అప్టిట్యూడ్, రీజనింగ్ లాంటి సబ్జెక్ట్స్ ను ఎంతగానో సాధన చేయాలన్నారు.ప్రతి విద్యార్థికి ఇంటర్వ్యూను ఎలా ఎదురుకోవాలనేధీ గొప్ప ఛాలెంజ్ గా ఉందని అన్నారు.ప్రతి ఇంటర్వ్యూలో కూడా విద్యార్థికి ముఖ్యము తన రెస్యూమేనన్నారు.ప్రస్తుతం ప్రతి ఒక్క ఉద్యోగ అవకాశం గురుంచి మరియు కంపెనీల గురుంచి సోషల్ మీడియా అయిన లింక్డ్ ఇన్ లో పొందుపరచడం జరుగుతున్నదని,ప్రతి విద్యార్థికి తమ ప్రొఫైల్ ద్వారా లింక్డ్ ఇన్ అకౌంట్‌లో ఖాతాను సృష్టించండి చాలా ముఖ్యమన్నారు.ప్రతి ఒక్క కంపెనీ వారు లింక్డ్ ఇన్‌లో గల విద్యార్థుల ప్రొఫైల్ ను చూస్తారని కావున ప్రతి విద్యార్థికి ఇది చాలా అవసరమన్నారు.విద్యార్థులు ఇంటర్వ్యూల్లో సాఫ్ట్ స్కిల్స్,కమ్యూనికేషన్ పెంపొందిన్చుకోవాలన్నారు.విద్యార్థులు ముఖ్యంగా తమ లక్ష్యాన్ని ఎలా కనుగొనాలి,ప్రీ–ఇంటర్వ్యూ ప్రిపరేషన్, ఇంటర్వ్యూలకు హాజరయ్యే సాంప్రదాయ పద్ధతి,ఇంటర్వ్యూను ఛేదించడానికి ఆధునిక పద్ధతి,మీరు పని చేయబోయే సంస్థ గురించి జ్ఞానాన్ని పెంచుకోవడం వంటివి చాలా అవసరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్,అల్యూమిని ఇంచార్జి డాక్టర్ కిరణ్ కుమార్,కో–ఆర్డినేటర్ జి.చరణ్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి కీలక బాధ్యతలు

### – తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడిగా నియామకం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక జాతీయ అధ్యక్షులుగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిని,జాతీయ ప్రధాన కార్యదర్శిగా బ్రహ్మశ్రీ డాక్టర్ వలబోజు మోహన్ రావులను నియమిస్తూ తెలుగు వెలుగు జాతీయసాహితీ వేదిక వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు పోలోజు రాజకుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా శనివారం డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక సేవలను జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల్లో ముందుకు తీసుకెళ్లాడానికి పూర్తి స్థాయిలో బాధ్యతలు తీసుకోవడం జరుగు తుందని స్పష్టం చేశారు.తాను ఇదివరకు తెలుగు వెలుగు జాతీయ సాహితీ వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా రెండు సంవత్సరాలు,జాతీయఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులుగా ఏడాది కాలం సేవలు అందించడం జరిగిందని గుర్తుచేశారు.తాను అందించిన సేవలను గుర్తించి జాతీయ అధ్యక్షులుగా నియమించడం పట్ల వేదిక వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు పోలోజు రాజకుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సాహితి వేదిక ద్వారా విభిన్న రంగాలలో సేవలు అందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలిచిన వారిని గుర్తించి మరింతగా ప్రోత్సహించటం కోసం అవార్డులు అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. మాతృ బాషా తెలుగుకు వెలుగులు తీసుకు రావడంతోపాటు వివిధ రకాల సేవా కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుంద న్నారు.అంతే కాకుండా పేద విద్యార్థులు చదుకోవడానికి వీలుగా అవసరమైన వాటిని వారికి సమాకుర్చడంతోపాటు బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# ఉరి వేసుకుని అంగన్వాడీ కార్యకర్త మృతి



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోనే దేవపట్ల గ్రామం ఆవుల వాండ్లపల్లికి చెందిన అంగన్వాడీ కార్యకర్త కవిత 43 రోజువారీగా విధులకువెళ్లిశనివారంఆమెపనిచేస్తున్న అంగన వాడి సెంటర్లోనే ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు యువతురాలి కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు ఈ విషయం తెలుసుకున్న సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం పోలీసులతో రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతికి గల కారణాలపై ఆరా తీశారు కుటుంబ సభ్యుల సమాచారం మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

# ఢిల్లీలో బీజేపీ ఘన విజయం

### ఓబులారిపల్లె బిజెపి మండల అధ్యక్షులు ముక్క రపేష్ రెడ్డి



**ఓబులవారిపల్లె మేజర్‌న్యూస్ :** ఢిల్లీలో బిజెపి శ్రేణులు విజయం సాధించిన నేపథ్యంలో ఓబులవారిపల్లి బీజేపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. బీజేపీ ఓబులవారిపల్లె మండల అధ్యక్షుడు మొక రూపేష్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ఢిల్లీ గడ్డపై విజయం సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మన రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే సెంటర్లో బిజెపి స్టేట్ లో టిడిపి ఉంటే ఎన్నో విజయాలు సాధించవచ్చు అని తెలిపారు.

# ఏఎల్‌సిసి సినిమా ఆడియో ప్రీ రిలీజ్ ఈవెంట్



కడప, మేజర్‌న్యూస్ : కడప నగరం శివారులో ఉన్న కెఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కాలేజీ లో "ఏఎల్‌సిసి" సినిమా ఆడియో ప్రీ రిలీజ్ ఈవెంట్ శుక్రవారం జరిగిందని సినిమా దర్శకుడు లేలీధర్ రావు కోలా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సినిమాలో హీరో జే పీ నవీన్, హీరోయిన్ శ్రావణి శెట్టి నటించారన్నారు. ఏఎల్‌సీసీ (ఓ యూనివర్సల్ బ్యాచిలర్) చిత్రం, గ్లోబల్ గా ప్రతి ఒక్క మగవాని జీవితం లో బ్యాచిలర్ గా ఉన్నపుడు జరిగే సంఘటనల ఆధారంగా రూపొందించిన సినిమా అని, ప్రతి ఒక్క అబ్బాయి తమను తాము చూసుకునేలా ఈ సినిమా ఉంటుందని తెలియ చేశారు. ఈ సినిమాలో మొత్తం నాలుగు పాటలు ఉంటాయి అన్నారు. అన్ని పాటలు మంచి సంగీతంతో, అన్ని కోణాలలో అద్భుతంగా వచ్చేయన్నారు. ఈ చిత్రంలోని పాటలు ప్రతి ఒక్క రూ వయసుతో సంబంధం లేకుండా హాయిగా తమను తాము ఊహించుకుంటూ మిత్రులతో తరచూ వినేలా ఉంటాయని తెలిపారు. శుక్రవారం 'బ్యాచిలర్ టైం' అనే పాటను మ్యాంగో మ్యూజిక్ సంస్థ ద్వారా విడుదల చేసామన్నారు. మిగిలిన అన్ని పాటలు అతి త్వరలో నే మ్యాంగో మ్యూజిక్ ద్వారా విడుదల అవుతాయని తెలియ పరిచారు. ఈ చిత్రం యెల్ ఆర్ ఫిల్మ్ సర్క్యూట్స్ సంస్థ బేనర్ పై లేలీధర్ రావు కోలా స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. ఈ చిత్రానికి సంగీతం: జస్వంత్ పి, సినిమాటోగ్రఫీ: చరణ్ తేజ్, ఇతర చిత్ర తారగణం: దనుష్ దేవర పోలి, శామ్ నాయక్, డి శ్రీనివాసులు రెడ్డి, కమల్, హరినాధ రాజు, నేత్ర, శ్రీకర్ కొమాండూరి, తదితరులు ఉన్నారు.

# ఆప్కాస్ రద్దు చేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి : సిఐటియు



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు. దాసరి విజయ్. జి ఏసుదాసు. మున్సిపల్ యూనియన్ నాయకులు మాట్లాడు పొరుగు సేవలు కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ ను రద్దు చేయాలని గురువారం జరిగిన మంత్రివర్గం తీర్మానించినట్లు పత్రికల్లో వచ్చింది. ఈ ప్రకటనతో ఆప్కాస్ లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నది. ఆప్కాస్ ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుంది ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడిరది. పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించాలని సిఐటియు జమ్మలమడుగు కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది అని అన్నారు.ఆప్కాస్ ఏర్పాటు కాకముందు మున్సిపాలిటీ రంగంలో ప్రతి సెక్షన్ కి దళారీ వ్యవస్థ కొనసాగేది జీతభత్యాల చెల్లింపు దళారీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేది.ప్రతి నెల జీతాలు చెల్లించేవారు కాదు ఐదు నుండి ఆరు నెలలు జీతాలు బకాయిలు పెండింగ్ పెట్టేవారు జీతాలలో కూడా పెద్ద ఎత్తున కోతలు విధించి కార్మికులను దగా చేసేవారు కార్మికుల బ్యాంకు పాస్ పుస్తకాలు కూడా వారి దగ్గరే పెట్టుకుని కార్మికులను వేధించేవారు అని అన్నారు.వ్యవస్థ ఏర్పాటు వల్ల వీటన్నిటికీ చెల్లు చీటీ జరిగింది. గత వైసిపి ప్రభుత్వం దళారీ వ్యవస్థను రద్దుచేసి ఉద్యోగాలును పర్మనెంట్ చేస్తామన్న హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఉన్న మున్సిపల్ కార్మికులు నాయకులు చెప్పిన మాటలు నమ్మారు కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఉద్యోగాలును పర్మనెంట్ చెయ్యలేమని దళారీ వ్యవస్థ స్థానంలో ప్రభుత్వమే మధ్యవర్తి పాత్ర పోషించే ఆప్కాస్ వ్యవస్థను తెచ్చిపెట్టింది అని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# తెలుగువారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలి

## అవనిగడ్డ శాసన సభ్యులు, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్



కడప సిటీ, మేజర్‌న్యూస్ : రచయితలు నిజాయతీతో, నిర్భీతితో సామాజిక వాస్తవాలను ఎలుగెత్తి చాటాలని, అప్పుడే ఆ సాహిత్యం దర్పణంగా నిలుస్తుందని, సమాజంలో మార్పులు తెస్తుందని అవనిగడ్డ శాసన సభ్యులు, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కడప నగరం శంకరాపురంలోని ఐఎంఏ హాల్లో వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో 'వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం – రాయలసీమ భాగస్వామ్యం' అనే శీర్షికతో 2వ సాహిత్య, సాంస్కృతిక మహాసభలు 'సాహితీ సమరాంగణ సార్వభౌమ' శ్రీకృష్ణదేవరాయుల సభావేదికపై నిర్వహించారు. ప్రారంభ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తొలి తెలుగు శాసనం పుట్టిన గడప రాయలసీమని, రాయలసీమవాసులు మరింత చైతన్యవంతులై భాషను సజీవంగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. కడప జిల్లాలో 1970లలో కడప జిల్లా రచయితల సంఘం విస్తృతంగా మహాసభలను నిర్వహించి రాష్ట్ర స్థాయిలో ప్రముఖులైన అనేకమంది కవులు, రచయిత లను ఆహ్వానించి విజయవంతంగా నిర్వహించారని, ఆ స్ఫూర్తితోనే తాముకూడా కృష్ణా జిల్లా రచయితల సంఘం నెలకొల్పి విస్తృతంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు, ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. 32వేల సంకీర్త నలు రచించినవాడు మన తెలుగువాడైన తాళ్లపాక అన్నమయ్య ఒక్కడేనని, కానీ ఆవిషయాన్ని మనం ప్రపంచానికి తెలిసేలా చాటి చెప్పుకోలేకపోతున్నామని అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాయలసీమలో పోతులూరి వీరబ్రహ్మం, వేమనలాంటి సంఘ సంస్కర్తలు ఆ నాటి సామాజిక చైతన్యం కోసం పాటుపడ్డారని, లోపాలని కడిగిపారేశారని, రచయితలు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. సభాధ్యక్షులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ రచయితలు ధైర్యంగా సమాజంలో ఉన్నటువంటి లోపాలను ఎత్తిచూపేలా రచనలు చేయాలన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రజలను చైతన్యం పరిచేలా తొలి చారిత్రక మహాకావ్యం రాయలసీమ గడ్డపైనే పుట్టిందన్నారు. రాయలసీమ పద్యానికి ప్రసిద్ధి కాగా కోస్తా ప్రాంతం వచనానికి, తెలంగాణ ప్రాంతం పాటకు ప్రసిద్ధమన్నారు. వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి స్వాగతోపన్యాసం చేస్తూ సంఘం అవిర్భావ వికాసాలను సభకు పరిచయం చేశారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో మహాసభలను నిర్వహిస్తామన్నారు. ఆత్మీయ అతిథి, ప్రసిద్ధ చలన చిత్ర నటుడు శివకృష్ణ మాట్లాడుతూ కవులకు, కళాకారులకు రాయలసీమ పెట్టింది పేరన్నారు. కవులు, రచయితులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. విశిష్ట అతిథి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు శలాక రఘునాథశర్మ మాట్లాడుతూ తెలుగు భాష అమృతం వంటిదని, ఇతర ఏ భాషలో లేనటువంటి నడక తెలుగు పద్యానికి ఉందన్నారు. జర్మన్ దేశస్థుడైన హాల్డెన్ అనే భాషావేత్త భారతదేశంలోని భాషలన్నింటిని అధ్యయనం చేసి దేశ అధికార భాషగా ఉండవలసిన లక్షణాలు తెలుగు మాత్రమే ఉన్నాయని చెప్పారని ఉటంకించారు. వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు, మరో ఆత్మీయ అతిథి షేక్ హుసేన్ సత్యాగ్ని మాట్లాడుతూ శివతాండవం వెలుగు చూసి గడ్డ రాయలసీమ అంటూ శివతాండవం గేయాన్ని ఆలపించి సభను ఉత్తేజపరిచారు. గౌరవ అతిథి, వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు మాట్లాడు తూ రాయలసీమ కరవు కాటకాలకు నిలయమైనా సాహిత్య సృష్టికి కొరతలేదన్నారు. మరో గౌరవ అతిథి, వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం జిల్లా గౌరవ సలహాదారులు అలపర్తి పిచ్చయ్య చౌదరి మాట్లాడుతూ కవిత్వం అనేది సమాజ హితాన్ని కాంక్షించేలా ఉండాలన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం నివేదిక సమర్పిస్తూ గతేడాది నిర్వహించిన వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం జిల్లా మహాసభలు విజయవంతంగా నిర్వహించామని, నేడు రాయలసీమ సాహిత్య సభలు నిర్వహిస్తూ మరో అడుగు ముందుకు వేశామన్నారు. ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి రచించిన శ్రీ శివ భక్తేంద్ర స్వామి, రామాయణ, భారత, భాగవతాల్లో కొన్ని పాత్రలు, జార్జిజ్యోతి రచించిన 'అగంతకుడు', మందల సుభాష్ చంద్రబోస్ రచించిన 'సుమశతకం', బుద్ధశతకం, పసలోడిపద్యాలు, మశక త్యాగం, ప్రేమ యోగం, డా. తమ్మిశెట్టి వెంకటనారాయణ రచించిన శ్రామిక కథలు – స్త్రీ చైతన్యం, డా. వి. సలీంబాష రచించిన 'సమీచీనం', మా ఏవీఎస్రాజు అభినందన సంచిక, గద్వాల సోమన్న రచించిన హృదయరాగాలు అనే పుస్తకాలను అతిథులు ఆవిష్కరించి రచయితలను సత్కరించారు. భూమిరెడ్డి స్వరూప రాణి అతిథులను వేదికపైకి ఆహ్వానించగా, డా. పెద్దిరెడ్డి నీలవేణి వందన సమర్పణ చేశారు. విద్యార్థులచే నిర్వహించిన యువకవయిత్రులు ఆలపించిన కవితలు సబికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు డా. చింతకుంట శివారెడ్డి, కార్యదర్శి డాక్టర్ భూతపురి గోపాలకృష్ణ శాస్త్రి, కోశాధికారి డా. రెడ్డి శేఖర్రెడ్డి, కార్యవర్గ సభ్యులు డా. వెల్లాల వెంకటేశ్వరచారి, డా. అనుగూరు చంద్రశేఖర్ రెడ్డి, డా. జి.వి సాయిప్రసాద్, డా. తుమ్మలూరు సురేష్ బాబు, డా. కోడూరు స్వతంత్ర బాబు, డా.పొదిలి నాగరాజు, డా.తవ్వా వెంకటయ్య, డా. ఎస్.రాజగోపాల్ రెడ్డి, రాయలసీమ నలుమూలల నుంచి హాజరైన కవులు, రచయితలు, సాహితీవేత్తలు, సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

# శాశ్వత నిత్యాన్నదాన పథకానికి లక్ష విరాళం



చక్రాయపేట,మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి వీరాంజ నేయ స్వామి ఆలయంలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి కడప జిల్లా పాలెంపల్లె గ్రామానికి చెందిన మేకల హనుమంతయ్య ఆయన కుమారుడు మేకల ఆంజనేయులు రూ.1,00,116 లను గండి ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్యకు అందజేశారు. వారికి ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి ప్రత్యేక దర్శనం చేపించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.రెండవ శనివారం కావడంతో గండి క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ రోజు 1200 మందికి నిత్యాన్నదాన గృహంలో భోజనం చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజస్వామి, గండి మాజీ ఛైర్మెన్ కల్లూరు వెంకటస్వామి,ఆలయ సూపరెండెంట్ షరీఫ్, స్టోర్ మేనేజర్ మురళీ ,ఆలయ ఇన్స్పెక్టర్ రవి,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించిన వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఎస్ఐ కొండారెడ్డి

పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ళ పట్టణంలోని వరికుంట్ల బస్ స్టాప్ వద్ద మద్యం సేవించి ద్విచక్ర వాహనం మరియు కారు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులను బ్రీత్ అనలైజర్ తో పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్.కొండారెడ్డి నిర్ధారించి వారిని అరెస్ట్ చేసి, వారి వాహనములను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. అలాగే పోరుమామిళ్ల టౌన్ పరిసర ప్రాంతాలలో పబ్లిక్ స్థలంలో మద్యం సేవిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# రిషికేశవకు మాతృయోగం

అట్లూరు, మేజర్ న్యూస్ : మండలంలోని అట్లూరు గ్రామలోని కాకి రిషికేశవ బద్వేలు టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు జిల్లాలో చాలామందికి వివిధ పార్టీలైన ప్రముఖులకు సుపరిచితులు తల్లిగాలైన రాణమ్మ అనారోగ్యంతో మృతి చెందారు, శనివారం వారి స్వగృహం నందు దహన సంస్కారాలు నిర్వహించబడునని కుటుంబ సభ్యులు తెలిపారు.




# లయోలాలో ఘనంగా విశ్రాంత అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి చిరు సత్కారం




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో నేడు కళాశాల కరస్పాండెంట్ ఆంటోనీ స్వామి మరియు కళాశాల ప్రిన్సిపల్ జోజీ రెడ్డి కళాశాలలో అధ్యాపకులుగా, అధ్యాపకేతర సిబ్బంది గా సేవలందించిన విశ్రాంత ఉద్యోగులందరినీ కూడా వారి సేవలను గుర్తించి వారికి ఆత్మీయంగా చిరు సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాలకు వారు చేసిన సేవలను ఎన్నడూ లయోల సంస్థ మరిచిపోదని, వారి సేవలను ప్రస్తుతం కళాశాలలో పని చేస్తున్న ప్రతి ఒక్క అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన విశ్రాంత సిబ్బంది వారి యొక్క క్షేమ సమాచారాలు వారు పనిచేసిన తీరును వారి కష్టసుఖాలను లయోలా సంస్థలో వారు పొందిన గుర్తింపును అన్ని విషయాలను కూడా సిబ్బందితో పంచుకున్నారు. విద్య గురించి ,జీవితం గురించి, వారు పడిన కష్టాల గురించి వారు ప్రస్తుత సిబ్బంది తో ముచ్చటించారు. ఈ యొక్క కార్యక్రమం విజయవంతంగా జరిపిన మరియు ఇందులో భాగమైన ప్రతి ఒక్కరికి యాజమాన్యం ధన్యవాదములు తెలిపినది. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల డెవలప్మెంట్ కమిటీ సభ్యులు శ్రీమతి ఎమ్మనూరు కళ్యాణి రెడ్డి, డాక్టర్ సాయి నరేంద్ర కుమార్ రెడ్డి, ఉదయ్ కుమార్, వెలవలి సుధీర్ మరియు ఇతర అధ్యాపకులు , అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# వందేళ్ల భారతీయ కథా సంకలనంలో వేంపల్లె షరీఫ్ కథ




వేంపల్లె, మేజర్‌న్యూస్: భారతదేశం లో గత వందేళ్లలో వచ్చిన వంద ఉత్తమ కథల సంకలనంలో జిల్లా వాసి వేంపల్లె షరీఫ్ రాసిన ఒంటి చేయ్యి కథకు స్థానం దక్కింది. ముంబైలోని ప్రపంచ ప్రఖ్యాత పుస్తక ముద్రణా సంస్థనైనా అలేఫ్ గత వందేళ్ల భారతీయ కథా సాహిత్యంలో వచ్చిన వంద ఎన్నదగిన కథలతో 100 భారతీయ కథా పేరుతో సంకలనాన్ని తీసుకొచ్చింది. కేరళ వాసి అయిన ప్రఖ్యాత కవి, అనువాదకుడు, కేంద్ర సాహిత్య అకాడమీ ది ఇండియా లిటరెట్ పత్రిక పూర్వ సంపాదకుడు ఏజె థామస్ ఈ సంకల నానికి సంపాదకత్వం వహించారు. ప్రపంచ ప్రఖ్యాత కథా రచయిత రస్కిన్ బాండ్ ముందు మాటతో ఈ పుస్తకాన్ని అలేఫ్ బుక్ కంపెనీ మార్కెట్లోకి విడుదల చేసింది. ప్రస్తుతం అమెజాన్‌లో అత్యధికంగా అమ్ముడు పోతున్న ఈ పుస్తకంలో ప్రపంచ ప్రసిద్ధ భారతీయ రచయితలైన రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రేమ్ చంద్, శరత్ చంద్ర ఛటర్జీ, సుబ్రమణ్య భారతి, కె.ఎం మున్షీ, కువెంపు, ఆర్కే నారాయణ్, ఇస్మాత్ చుగ్తాయ్, కుష్వంత్ సింగ్, సత్యజిత్ రే, మహాశ్వేత దేవి, రస్కిన్ బాండ్, ప్రతిభారే, శశిథరూర్, వివేక్ శాన్ భాగ్, డేవిడ్ డేవిడర్, వైకం బషీర్ మొహమ్మద్ వంటి ఉద్దండుల కథలు ఉన్నాయి. వీరి సరసన తెలుగు నుంచి చలం, కవన శర్మ, సయ్యద్ సలీం, తురగా జానకీ రాణి, వేంపల్లె షరీఫ్ కథలకు స్థానం కల్పించారు. షరీఫ్ 2015 లో రాసిన 'ఒంటి చెయ్యి' కథను బెంగళూరుకు చెందిన ప్రముఖ అనువాదకుడు ఎన్. ఎస్ మూర్తి సిరిప్రిలిడ్ వరల్డ్ పేరుతో ఇంగ్లీషులోకి అనువాదం చేశారు. ప్రస్తుతం ఆ కథకు ఇంతటి గౌరవం దక్కడం పట్ల షరీఫ్ ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు కథ అందులోనూ రాయలసీమ కథ ఎందులోనూ తక్కువ కాదని ఆయన అన్నారు. రాయలసీమ నుంచి మరింతమంది గొప్ప రచయితలు ఉన్నారని వాళ్ల కథలకు కూడ భవిష్యత్తులో ఇలాంటి సంకలనాల్లో స్థానం ఉండాలని కోరుకొంటున్నట్లు చెప్పారు.

# ఢిల్లీలో బీజేపీ విజయంతో చెన్నూరులో బీజేపీ నేతలు సంబరాలు




చెన్నూరు, మేజర్‌న్యూస్: బీజేపీ దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని విజయం సాధించడంతో చెన్నూరులో బీజేపీ నాయకులు భారీగా బాణాసంచా పేల్చి,స్వీ ట్లు పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ అవినీతి నిర్మూలనే ధ్యేయంగా పుట్టిన ఆమ్ ఆద్మీ పార్టీ అదే అవినీతి కంపులో పడి అధికారాన్ని దూరం చేసుకున్నారని చెప్పారు. ఒక ముఖ్యమంత్రి లిక్కర్ కేసులో అరెస్ట్ కావడం ఢిల్లీ నగరంలో కాలుష్యం నివారణకు చర్యలకు చేపట్టకపోవడం తోపాటు మోసపూరిత హామీల ఇవ్వడం వంటి వాటితో ఆప్ పార్టీ వల్ల ఢిల్లీ ప్రజలు విసిగి వేసారి పోయిన సమయంలో అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీని చూసి ప్రజలు భాజాపాకు పట్టం కట్టారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని హామీలు ఇచ్చినా ఒక్క సీటు కూడా ఇవ్వకుండా వారి పార్టీని ప్రజలు బంగాళాకాతంలో కలిపారని చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఢిల్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాజాపా మండల అధ్యక్షులు గాడి భాస్కర్, రాష్ట్ర నాయకులు మాదిరిని రామసుబ్బయ్య, మహిళా అధ్యక్షురాలు పెదబల్లె సరోజనమ్మ,రెడ్డి ప్రసాద్,ముని సుబ్బారెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,ఎస్టి నాయకులు శ్రీనివాసులు, ప్రతాప్‌రెడ్డి,శివరాం,కాశి పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో అన్నదానం

ప్రత్యేక పూజలో జిల్లా జడ్జి శ్రీదేవి..



వల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలో పాల్గొన్న జిల్లా జడ్జి శ్రీదేవి, ఆలయ సంప్రదాయం మేరకు స్వాగతం పలికిన అర్చకులు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి, వైద్యనాథేశ్వర స్వామి, కామాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం పుష్పగిరిలో శనివారం రోజున పెడుతున్న అన్నదానం రెండు వారాలుగా నిలిచిపోయిన సందర్భంగా ఎట్టకేలకు దేవస్థానం ఆధ్వర్యంలో ఈవో శ్రీనివాసులు అన్నదానం ప్రారంభించారు, ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ పుష్పగిరి పుణ్యక్షేత్రంలో భక్తులు ఎవరైనా దేవస్థానం అభివృద్ధికి గాని, అన్నదానం కొరకు గాని ఎటువంటి కానుకలు ఇవ్వదలుచుకున్న కచ్చితంగా రసీదు పొందాలని తెలిపారు, దేవస్థానం తరపున రసీదు కచ్చితంగా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు, జిల్లా నలుమూలల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ఐ ప్రతాపరెడ్డి, వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, శంకర్ రెడ్డి, రమణారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, చిట్టిబాబు, దేరంగుల గోపాల్, దాసరి శ్రీనివాసులు, నరసింహ, ఏనుగుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

వేముల, మేజర్‌న్యూస్: వేముల మండలం స్థానిక వేముల గ్రామంలోని వెంకటేశ్వరపురంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఈ రోజు ఉదయం 7 గంటలు నుంచి నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు తెలియజేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో శ్రీ మహాగణపతి,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర, గంగమ్మ సహిత ధ్వజ శిఖర సహిత సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమలను నిర్వహించనున్నారు. ఈరోజు ఉదయం ఏడు గంటలకు పూజా కార్యక్రమాలను పురోహితులు శ్రీ గడియారం కిరణ్ కుమార్ శర్మ గారి ఆధ్వర్యంలో గణపతి పూజ, స్వస్తివాచనం, పంచాంగవ్య ప్రశనం, మేళన, పోషణ, ఆశ్చర్యాది ఋత్విక్ వరణం, యాగశాలప్రవేశం, ప్రధాన కలశ స్థాపన,షోడశ స్తంభ పూజ,నవగ్రహ,వాస్తు మండల ఆరాధన,సుందరకాండ పారాయణం,యంత్రాలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,నవగ్రహ జపాలు, నివేదన,మంగళహారతి,తీర్థ ప్రసాదాల వినియోగం. మరియు సాయంత్రం ఐదు గంటలకు ప్రదోషకాల పూజలు మృత్యంగ్రహణం, అంకురార్పణం, విగ్రహాలకు



జలధివాసం, దీక్ష హోమం, స్వస్తి, మంగళహారతి, వేదొక్త మంత్రపుష్పం పూజలు నిర్వహించబడును. ఈ పూజా కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు గ్రామ ప్రజలు కోరారు.